గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 139, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, సోమవారం - 25- జూన్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## లోక్ సభలో ప్రతిపక్ష నేతను 'షాడో పీఎం' అని ఎందుకంటారు?

### గత పదేళ్లుగా ఎల్ఓపీ ఎందుకు లేరు?

న్యూఢిల్లీ :18వ లోక్ సభలో ప్రతిపక్ష నేత ఎవరు? అన్న ప్రశ్న ఇప్పుడు కీలకంగా మారింది. ప్రస్తుత లోక సభలో అధికార పార్టీ బీజేపీ తరువాత, ఎక్కువ స్థానాలు సాధించిన కాంగ్రెస్ నుంచి ప్రతిపక్ష నేత ఉంటారు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలకు ముందు లోక్ సభలో ప్రతిపక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది. 2014 నుంచి లోక్ సభలో అధికారికంగా ప్రతిపక్ష నేత ఎవరూ లేరు. పదేళ్ల తరువాత ఇప్పుడు మళ్లీ అధకారికంగా ఎల్ఓపీ ఉండనున్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతను కొన్ని విశేషాధికారాలు ఉంటాయి. ఎల్ఓపీని షాడో పీఎం అని కూడా అంటారు.

2లో



## రూ. 2 వేల కోట్ల అప్పు...!

## వేలానికి ఏపీ ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లు

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఆదాయ వనరుల సమీకరణపై దృష్టి పెట్టింది. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన కూటమి పార్టీలు, వాటిని నెరవేర్చాల్సిన అవసరం ఉంది. అందుకోసం భారీస్థాయిలో నిధులు అవసరం కానుంది. వాటిని సమకూర్చాల్సిన అవసరం ఉంది. దీంతో ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుంది.అందులో భాగంగా ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ బాండ్లను

## ఎలాన్ మస్క్ కు పదకొండో బిడ్డ



- న్యూరాలింక్ ఉద్యోగినితో మూడో బిడ్డను కన్న మస్క్
- మొత్తంగా మస్క్ కు పదకొండు మంది సంతానం
- మొదటి భార్యతో ఐదుగురు, గర్ల్ ఫ్రెండ్స్ తో ఆరుగురు పిల్లలు

# బోనాల నిర్వహణకు రూ. 20 కోట్లు

- తెలంగాణ ప్రతిష్ట చాటేలా బోనాలు..
- సీఎం రేవంత్ రెడ్డి చైర్మన్‌గా ఉత్సవ కమిటీ
- ప్రధాన దేవాలయాలకు ఉత్సవ కమిటీల ఎంపిక ప్రక్రియ రెండు మూడు రోజుల్లో పూర్తవుతుంది
- పిల్లలు, వృద్ధుల విషయంలో జాగ్రత్తవహించాలి
- బోనాల ఉత్సవాలను ప్రదర్శించేలా హోర్డింగ్ లు, ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి



వివరాలు 2లో..

హైదరాబాద్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆషాడ బోనాల ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ ఏడాది బోనాల నిర్వహణకు సీఎం రేవంత్ రెడ్డి రూ. 20 కోట్లను మంజూరు చేశారని మంత్రి సురేఖ ప్రకటించారు. బోనాలను వైభవోపేతంగా మిగతా..2లో

## మిత్రదేశం సంచలనం..!!

- కీలక నిర్ణయాలతో సంచలనం
- రక్షణ సంబంధాలు, రక్షణ ఉత్పత్తి
- ఉగ్రవాద నిర్మూలనలో సహకారం
- పరస్పర సహకారాన్ని బలోపేతం



2లో

న్యూఢిల్లీ : పొరుగున ఉన్న భారత్ తమకు ఎప్పుడూ మిత్రదేశమని, భారత్ తో సంబంధాలకు బంగ్లాదేశ్ ఎంతో విలువనిస్తుందని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా అన్నారు. రక్షణ సంబంధాలు, రక్షణ ఉత్పత్తి, ఉగ్రవాద నిర్మూలనలో సహకారం, సరిహద్దు నిర్వహణ తదితర అంశాలపై ప్రధాని నరేంద్ర మోడీ, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా శనివారం ఢిల్లీలో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో చర్చించారు. ఆ తర్వాత బంగ్లాదేశ్ ప్రధానితో కలిసి సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడారు. పొరుగు దేశం న్యూఢిల్లీ మొదటి విధానం, యాక్ట్ ఈస్ట్ పాలసీ, విజన్ సాగర్, ఇండో-పసిఫిక్ విజన్ సంగమం వద్ద ఉందన్నారు.'రక్షణ సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు రక్షణ ఆయుధాల ఉత్పత్తి నుంచి సాయుధ దళాల ఆధునీకరణ వరకు విస్తృతంగా చర్చలు జరిపాం. ఉగ్రవాద నిరోధం, మిగతా..2లో

## మచిలీపట్నంలోనూ వైసీపీ అక్రమ కట్టడం!



మచిలీపట్నం:వైసీపీ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యాలయాల పేరుతో అక్రమ కట్టడాల నిర్మాణానికి పాల్పడింది. ఇప్పటికే తాడేపల్లి ప్రాంతంలో

## తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

### రాహుల్-ప్రియాంక



న్యూఢిల్లీ : తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రైతుల రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించింది. మంత్రివర్గ భేటీ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అయితే రైతుల రుణమాఫీపై కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు స్పందించారు. తెలంగాణ అన్నదాతలను అభినందిస్తూ.. తాము చెప్పినట్టే చేసి మాట నిలబెట్టుకున్నామని పేర్కొన్నారు.తెలంగాణ రైతు కుటుంబాలకు శుభాకాంక్షలు తెలుపుతూ రాహుల్ గాంధీ శనివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో స్పందించారు. 40 లక్షలకు పైగా రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసే 2 లక్షల రూపాయల వరకు ఉన్న మీ అన్ని రుణాలను మాఫీ చేయడం ద్వారా కిసాన్ న్యాయ్ హామీని నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా..2లో

## జగన్నాథ రథయాత్రలో రథాన్ని లాగితే మోక్షం జులై 7 నుంచి ప్రారంభం



2లో

ఒడిశా: అందరి దృష్టిని ఆకర్షించే మహత్తర యాత్ర జగన్నాథ రథయాత్ర. ఒడిశాలోని పూరీలో జరిగే ఈ యాత్ర తిలకించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు విచ్చేస్తారు. ఏటా ఆషాడ మాసంలో

# 24న ఏపీ కేబినెట్ భేటీ..!!

- ఆ శుభవార్త వచ్చేనా?.. సర్వత్రా ఆసక్తి
- కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలు
- టీడీపీ కూటమి అనేక హామీలు
- వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి



వివరాలు 2లో..

అమరావతి : జూన్ 24వ తేదీ ఏపీ మంత్రివర్గం తొలిసారిగా భేటీ కానుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరగనున్న కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు.వీటితో పాటు వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపే అంశంపైనా ఏపీ మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఏపీ కేబినెట్ తొలి భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అలాగే ప్రభుత్వ ప్రాధాన్యాలను సీఎం చంద్రబాబు మంత్రులకు వివరించనున్నారు. మంత్రివర్గ సమావేశంలో హామీల అమలు, పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణంపై చర్చించనున్నారు. అలాగే గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై విచారణ చేయించే అంశంపైనా చర్చించనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రివర్గ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రివర్గం తొలిసారిగా జూన్ 24వ తేదీ భేటీ కానుంది. జూన్ 24వ తేదీ ఉదయం పదిగంటలకు ఏపీ కేబినెట్ భేటీ ప్రారంభం కానుంది, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుండగా.. కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలు చర్చించనున్నారు.

## వైసీపీ ఆఫీసు బిల్డింగ్ కూల్చివేత - నిజాలు



తెనాలి : వైసీపీ 2024 జూన్ 21న హైకోర్టులో వేసిన కేసులో చట్టబద్దంగా చర్యలు తీసుకోవాలని కోర్టు సూచించింది. అప్పటికే అనేక సార్లు అవకాశం ఇచ్చినా సమాధానం లేనందున 2024 జూన్ 22(శనివారం)న అధికారులు నిర్మాణంలో ఉన్న ఈ భవనాన్ని కూల్చి వేశారు. సి. ఆర్.డి.ఏ చట్టం సెక్షన్ 115 ప్రకారం అక్రమ నిర్మాణాలను కూల్చి వేసే హక్కు సి.ఆర్.డి.ఏ అధికారులకు ఉంది.తెనాలి సబ్ కలెక్టర్ 01.02.2023న ప్రపోజల్ పంపిస్తూ సి.ఆర్.డి.ఏ వారు 5.35 ఎకరాలు సీడ్ యాక్సస్ రోడ్డు కోసం మార్కింగ్ చేశారని ఈ భూమిని కేటాయించాలంటే ఇరిగేషన్ శాఖ అనుమతి కావాలని నివేదించారు. సెక్షన్ 114 ప్రకారం ఈ అక్రమ నిర్మాణాలను కొనసాగించిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుని మూడేళ్ళు జైలు శిక్ష విధించడానికి కూడా చట్టం అవకాశం కల్పించబడింది.డొక్కా మాణిక్య వర ప్రసాద్ 05.01.2023న తాడేపల్లి సర్వే నెం. 202/ఏ బోట్ యార్డు స్థలం

## తన వారసుడిగా మేనల్లుడు ఆకాశ్ ఆనంద్ ను ప్రకటించిన బీఎస్పీ అధినేత్రి మాయావతి

- ఎన్నికల ముందు ఆకాశ్ ఆనంద్ ను రాజకీయ వారసుడి హోదా నుంచి తప్పించిన మాయావతి
- అతడు ఇంకా పరిణతి సాధించాల్సి ఉందని నాడు వ్యాఖ్యలు
- లోక్ సభ ఎన్నికల్లో బీఎస్పీకి ఒక్క స్థానం కూడా దక్కని వైనం
- మళ్లీ మేనల్లుడికి పార్టీలో పట్టం కట్టిన బీఎస్పీ అధినేత్రి



ఢిల్లీ: బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జాతీయ అధ్యక్షురాలు మాయావతి తన రాజకీయ వారసుడిగా మేనల్లుడు ఆకాశ్ ఆనంద్ ను ప్రకటించారు. ఆకాశ్ ఆనంద్ తాజాగా బీఎస్పీ జాతీయ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించనున్నారు. మాయావతి వారసుడిగా ఆకాశ్ ఆనంద్ ఎంపిక వివరాలను బీఎస్పీ నేత సర్వర్ మాలిక్ వెల్లడించారు. ఇటీవలి లోక్ సభ ఎన్నికల్లో బీఎస్పీ ఒక్క స్థానం కూడా గెలవలేక చతికిలపడింది. ఈ నేపథ్యంలో, పార్టీ భవితవ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మాయవాతి నేడు లక్నోలో సమీక్ష సమావేశం నిర్వహించారు

## భూమి వైపు దూసుకొస్తున్న గ్రహశకలం.. ఢీ కొట్టే చాన్స్ 72 శాతం



- 2038 జులై 12న భూమిని తాకే అవకాశం ఉందన్న నాసా
- ముప్పును తప్పించేందుకు ఇప్పటికైతే సంసిద్ధంగా లేమని వెల్లడి
- గ్రహశకలం ఎంతుందనే విషయంలో స్పష్టత లేదని వివరణ

# మచిలీపట్నంలోనూ వైసీపీ అక్రమ కట్టడం!

మొదటి పేజి తరువాయి

అక్రమ కట్టడాన్ని ప్రభుత్వం కూల్చింది. అలాగే విశాఖ, అనకాపల్లిలో వున్న కట్టడాల మీద కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. మచిలీపట్నంలో కూడా వైసీపీ పార్టీ కార్యాలయం పేరుతో అక్రమ కట్టడాన్ని నిర్మించినట్టు తెలుస్తోంది.మచిలీపట్నం పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో అధునాతన సదుపాయాలతో నిర్మాణం వైసీపీ కార్యాలయం నిర్మాణం పూర్తి అయ్యే దశలో వుంది. ఇప్పుడు అధికారులు ఈ కట్టడం మీద దృష్టి సారించారు. పోలీసు గ్రౌండ్స్.లో వున్న రెండెరకాల స్థలాన్ని మునిసిపాలిటీలో మూజువాణి ఓటుతో ఆమోదించుకుని వైసీపీ కృష్ణాజిల్లా కార్యాలయ నిర్మాణం చేపట్టారు. వాస్తవానికి ఈ భూమి పోలీసు శాఖది. పోలీసు శాఖపై ఒత్తిడి తెచ్చి.. మునిసిపాలిటీ పాలక మండలి అనుమతితో ఈ అక్రమన నిర్మాణం చేపట్టారు. ఈ భూమిపై నిజానికి మునిసిపాలిటీకి అధికారం లేదు. పైగా ఒక రాజకీయ పార్టీకి 99 ఏళ్లపాటు లీజుకు ఇస్తూ మునిసిపాలిటీ పాలక మండలి ఆమోదం తెలపటం అభ్యంతరకరమని అప్పట్లో తెలుగుదేశం పార్టీ వాదించింది. కానీ అధికార బలంతో ఈ భూమిని జగన్ పార్టీ స్వాధీనం చేసుకుంది. ఈ స్థలంలో ప్రజలకు ఉపయోగపడే రీతిలో భోగరాజు సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి యూనియన్ బ్యాంకు ముందుకు వచ్చింది. కానీ ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. ఇక్కడ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎంపీ బాలశౌరి కృషి చేశారు. అయితే, బాలశౌరి మీద వ్యతిరేకతతో అప్పటి ఎమ్మెల్యే పేర్నినాని అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో మచిలీపట్నం పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లో నిర్మించిన జగన్ పార్టీ కార్యాలయంపై ప్రభుత్వం దృష్టి సారించినట్టు సమాచారం.

# జగన్నాథ రథయాత్రలో రథాన్ని లాగితే మోక్షం జులై 7 నుంచి ప్రారంభం

మొదటి పేజి తరువాయి

జగన్నాథ రథయాత్ర జరుగుతుంది. ఈ ఏడాది జులై 7వ తేదీ నుంచి ప్రారంభం కాబోతుంది.రథయాత్ర ప్రారంభం కావడానికి ముందు జగన్నాథుడు జ్యేష్ఠ మాసంలోని పౌర్ణమి నుండి అమావాస్య వరకు అనారోగ్యానికి గురవుతాడు. పక్షం రోజుల పాటు ఆలయం తలుపులు మూసివేస్తారు. దీన్నే ఆలయ భాషలో అనసార్ అంటారు. ఈ సమయంలో దేవుని దర్శనం ఉండదు. దేవుడికి మూలికలతో చేసిన కషాయాలను అందిస్తారు. ఈ సంప్రదాయం వేలాది సంవత్సరాలుగా కొనసాగుతోంది. రథయాత్రకు ఒక రోజు ముందు నుంచి స్వామి వారు ఆరోగ్యంగా ఉంటారు. అప్పుడు వారిని ఆలయ గర్భగుడికి తిరిగి తీసుకువస్తారు.జూలై 7 న జగన్నాథుడు, సోదరుడు బలభద్ర, సోదరి సుభద్రతో కలిసి గుండిచా ఆలయానికి వెళ్తాడు. ఇక్కడ స్వామివారికి వివిధ రకాల వంటకాలు అందిస్తారు. స్వామి వారు తొమ్మిది రోజులు ఇక్కడే ఉంటాడ. ఆ తరువాత అతను తన అత్త ఇంటి నుండి తన ఆలయానికి తిరిగి వస్తాడు. ఈ రథయాత్ర జగన్నాథ్ ఆలయం నుండి ప్రారంభమై పూరీ పట్టణం గుండా వెళ్లి గుండిచా ఆలయానికి చేరుకుంటుంది. ఇక్కడ జగన్నాథుడు, బలభద్ర, సుభద్ర ఏడు రోజుల పాటు విశ్రాంతి తీసుకుంటారు.గుండిచా ఆలయం జగన్నాథుడు అత్త నివాసంగా చెప్తారు. పురాణ విశ్వాసాల ప్రకారం దేవశిల్పి విశ్వకర్మ జగన్నాథ్, బలభద్ర, దేవి సుభద్ర విగ్రహాలను నిర్మించారు. ఆషాడ మాసం పదవ రోజున అన్ని రథాలు మళ్ళీ ప్రధాన ఆలయం వైపు బయలుదేరుతాయి. రథాల ఉపసంహరణ కర్మను బహుదా యాత్ర అంటారు.పూరీలో రథయాత్ర కోసం జగన్నాథుడు, సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్ర కోసం మూడు వేర్వేరు రథాలు తయారు చేస్తారు. బలభద్రుడి రథం ముందు వరుసలో ఉంటే మధ్యలో సుభద్ర అమ్మవారి రథం ఉంటుంది. ఇక వెనుక జగన్నాథుడి రథం ఉంటుంది. బలభద్ర రథాన్ని తలాధ్వజ్ అంటారు. దీని రంగు ఎరుపు, ఆకుపచ్చగా ఉంటుంది. ఇక సుభద్ర దేవి రథం పేరు పద్మ రథం లేదా దర్పాదలన్ అని పిలుస్తారు. ఇది నలుపు, ఎరుపు రంగులో ఉంటుంది. ఇక చివరిగా జగన్నాథుడి రథం పేరు గరుడ్వజ లేదా నందిఘోష అని పిలుస్తా రథం ఎరుపు, పసుపు రంగులో ఉంటుంది.అన్ని రథాలు వేప చెక్కతో ఎటువంటి ఇనుము ఉపయోగించకుండా ప్రత్యేకంగా తయారు చేస్తారు. దీనిని 'దారు' అంటారు. ఇందుకోసం జగన్నాథ్ ఆలయంలో ప్రత్యేక కమిటీ ఏర్పడుతుంది. జగన్నాథుడి రథం 45.6 అడుగుల ఎత్తు, బలభద్రుడి రథం 45 అడుగులు, సుభద్రా దేవి రథం 44.6 అడుగుల ఎత్తు ఉంటుంది. రతయాత్రలో పాల్గొన్న భక్తులకు విశేష ఫలితాలు లభిస్తాయని నమ్ముతారు. జగన్నాథుడి రథయాత్రలో రథాన్నిలాగడం వల్ల మరణించిన తర్వాత ఆత్మకు ముక్తి లభిస్తుందని భక్తుల విశ్వాసం. భక్తులు ఉపవాసం ఉండి ఈ రథాలను లాగుతారు.

# లోక్ సభలో ప్రతిపక్ష నేతను 'షాడో పీఎం' అని ఎందుకంటారు?

న్యూఢిల్లీ :18వ లోక్ సభలో ప్రతిపక్ష నేత ఎవరు? అన్న ప్రశ్న ఇప్పుడు కీలకంగా మారింది. ప్రస్తుత లోక సభలో అధికార పార్టీ బీజేపీ తరువాత, ఎక్కువ స్థానాలు సాధించిన కాంగ్రెస్ నుంచి ప్రతిపక్ష నేత ఉంటారు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలకు ముందు లోక్ సభలో ప్రతిపక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది. 2014 నుంచి లోక్ సభలో అధికారికంగా ప్రతిపక్ష నేత ఎవరూ లేరు. పదేళ్ల తరువాత ఇప్పుడు మళ్లీ అధకారికంగా ఎల్ఓపీ ఉండనున్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతను కొన్ని విశేషాధికారాలు ఉంటాయి. ఎల్ఓపీని షాడో పీఎం అని కూడా అంటారు. ఆయన ప్రతిపక్ష సభ్యులతో ఒక షాడో కేబినెట్ ను కూడా నిర్వహిస్తారు.లోక్ సభ లో ప్రతిపక్ష నేత పదవి పొందడానికి ఆ ప్రతిపక్షం కొన్ని అర్హతలను సాధించాలి. అధికార పక్షం తరువాత, విప పార్టీలో అత్యధిక లోక్ సభ స్థానాల్లో గెలిచిన పార్టీకి చెందిన నాయకుడికి పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత హోదా కల్పిస్తారు. ఇది కేబినెట్ మంత్రి తో సమానమైన హోదా. అయితే, ఎల్ఓపీ పొందడానికి అధికార పక్షం తరువాత అత్యధిక స్థానాలు మాత్రమే సాధిస్తే సరిపోదు. మొత్తం లోక్ సభ స్థానాల్లో కనీసం 10% సీట్లలో గెలిస్తేనే ఆ హోదా కల్పిస్తారు. అందుకు సంబంధించిన అధికారాలు ప్రాప్తిస్తాయి. అంటే, మన లోక్ సభలో మొత్తం స్థానాల సంఖ్య 543. అందులో 10% అంటే 55 సీట్లు. అంటే, లోక్ సభలో ప్రతిపక్ష నేత పదవి పొందాలంటే ఏదైనా విపక్షం కనీసం 55 సీట్లలో గెలిచి తీరాలి.గత పదేళ్లుగా మన పార్లమెంటులో అధికారికంగా ఎల్ఓపీ లేరు. అందుకు కారణం, ఏ విపక్షం కూడా కనీసం 55 సీట్లలో గెలవలేకపోవడమే. 2014 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 44 స్థానాల్లో మాత్రమే విజయం సాధించగలిగింది. దాంతో, ఆ పార్లమెంట్ లో అధికారికంగా ఎల్ఓపీ లేరు. ఆ తరువాత, 2019 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 52 సీట్లను గెల్చుకుంది. దాంతో, ఆ పార్లమెంటులో కూడా అధికారికంగా ఎల్ఓపీ ని నియమించే పరిస్థితి రాలేదు.అయితే, 2024 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ బాగా పుంజుకుంది. ఆ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన రెండు భారత్ జోడో యాత్రలు అందుకు బాగా దోహదపడ్డాయి. 2024 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 99 సీట్లను గెల్చుకుని, 18వ లోక్ సభలో రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రతిపక్ష నేత పదవి సాధించడానికి అవసరమైన 55 సీట్లకు మించి కాంగ్రెస్ గెల్చుకోవడంతో ఆ సారి అధికారికంగా ఎల్ఓపీ గా కాంగ్రెస్ నేత ఉండనున్నారు. రాహుల్ గాంధీని ఆ పదవి చేపట్టాల్సిందిగా కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు. సీడబ్ల్యూసీ కూడా ఆ మేరకు ఒక తీర్మానం అమోదించింది. ఒక వేళ రాహుల్ గాంధీ ఆ పదవి చేపట్టని పక్షంలో, మనీష్ తివారీ, కుమారి సెల్జా, గౌరవ్ గొగోయ్ ల్లో ఎవరికైనా ఆ అవకాశం దక్కవచ్చు.లోక్ సభలో ప్రతిపక్ష నేత పదవి 1969 నుంచే గుర్తింపులోకి వచ్చింది. 1969లో రామ్ సుభాగ్ సింగ్ లోక్ సభకు తొలి గుర్తింపు పొందిన ఎల్ఓపీ అయ్యే వరకు ఈ పదవిని గుర్తించలేదు. పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుల జీతభత్యాల చట్టం, 1977 ద్వారా ఈ పదవికి చట్టబద్ధమైన గుర్తింపు లభించింది. ప్రతిపక్ష నాయకుడి గుర్తింపును లోక్ సభ స్పీకర్ ఇస్తారని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్ మెంట్ బుక్ లెట్ లో పేర్కొన్నారు. అయితే ప్రతిపక్ష నేత నియామకానికి సంబంధించి 10 శాతం నిబంధన పార్లమెంటు చట్టం లో లేకపోవడం గమనార్హం.

# రూ. 2 వేల కోట్ల అప్పు...!

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఆదాయ వనరుల సమీకరణపై దృష్టి పెట్టింది. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన కూటమి పార్టీలు, వాటిని నెరవేర్చాల్సిన అవసరం ఉంది. అందుకోసం భారీస్థాయిలో నిధులు అవసరం కానుంది. వాటిని సమకూర్చాల్సిన అవసరం ఉంది. దీంతో ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుంది.అందులో భాగంగా ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ బాండ్లను కూటమి ప్రభుత్వం వేలానికి పెట్టింది. ఈ సెక్యూరిటీ బాండ్ల వేలం ఈనెల 25న జరగనుంది. భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఈ-కుబేర్) వేలం వేయనుంది. కాంపిటీటివ్, నాన్ కాంపిటీటివ్ బిడ్స్ రూపంలో ఆర్బీఐ వాటిని విక్రయిస్తుంది.నిర్వహించబోయే స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో రూ. 2,000 కోట్ల అప్పుకు రాష్ట్ర ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే, రెండు సెక్యూరిటీ బాండ్లను ఏపీ ప్రభుత్వం వేలానికి పెట్టింది. ఈ అంశాన్ని భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) ధృవీకరించింది.ఈ బాండ్ల కాల పరిమితి నిర్ణయించింది. ఒక బాండు 11 ఏళ్లు, రెండో బాండు 20 ఏళ్లు కాల పరిమితి ఉంటాయి. వీటిని వ్యక్తులు, సంస్థలు కొనుగోలు చేయొచ్చు. కాంపిటీటివ్ విధానంలో బాండ్లను కొనదలిచిన వారు ఈనెల 25న ఉదయం 10:30 నుంచి 11:30 గంటల మధ్య బిడ్స్ ను దాఖలు చేయాల్సి ఉంటుంది.ఏపీతో సహా మరో తొమ్మిది రాష్ట్రాలు తమ సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టాయి. ఇందులో తెలంగాణ-రూ. 1,000 కోట్లు, కేరళ-రూ.1,500 కోట్లు, తమిళనాడు-రూ.3,000 కోట్లు, పశ్చిమ బెంగాల్-రూ.3,500 కోట్లు, రాజస్థాన్-రూ.4,000 కోట్లు, హర్యానా-రూ.1,500 కోట్లు, జమ్మూకాశ్మీర్-రూ.500 కోట్లు, మిజోరాం-రూ.71 కోట్ల మేర విలువ చేసే సెక్యూరిటీ బాండ్లు ఉన్నాయి. మొత్తంగా తొమ్మిది రాష్ట్రాలు నుంచి రూ.17,071 కోట్లు విలువ చేసే సెక్యూరిటీ బాండ్లను రిజర్వ్ బ్యాంక్ ఈనెల 25న వేలం వేస్తుంది.

# ఎలాన్ మస్క్ కు పదకొండో బిడ్డ

ఢిల్లీ: స్పేస్ ఎక్స్, టెస్లా కంపెనీల అధినేత ఎలాన్ మస్క్ మరోసారి తండ్రయ్యారు.. ఆయన గర్ల్ ఫ్రెండ్, న్యూరాలింక్ ప్రాజెక్ట్ హెడ్ షివాన్ జెలిస్ కు మూడో బిడ్డ పుట్టాడు. దీంతో ఎలాన్ మస్క్ సంతానం సంఖ్య పదకొండుకు చేరింది. మొదటి భార్య జస్టిన్ మస్క్ తో ఎలాన్ మస్క్ ఐదుగురు పిల్లలకు తండ్రయ్యారు. ఆపై భార్యతో విడిపోయిన మస్క్.. మ్యూజిషియన్ గ్రిమెస్ తో డేటింగ్ చేశారు. ఆమెతో ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చారు. 2021 లో తన కంపెనీ చేపట్టిన స్పెషల్ ప్రాజెక్ట్ న్యూరాలింక్ కు హెడ్ గా వ్యవహరిస్తున్న షివాన్ జెలిస్ తో మస్క్ సహజీవనం చేశారు. అదే ఏడాది జెలిస్ కవల పిల్లలకు జన్మనిచ్చింది. అప్పట్లో మస్క్ మాట్లాడుతూ.. ఎక్కువ మంది పిల్లలు లేకుంటే నాగరికత కుంగిపోతుందని, అందుకే తాను పది మంది పిల్లలకు తండ్రయ్యానని చెప్పారు. తాజాగా మరో బిడ్డకు జెలిస్ జన్మనివ్వడంతో మస్క్ సంతానం పదకొండుకు చేరింది. తన వద్ద పనిచేస్తున్న ఉద్యోగినులతో సన్నిహిత సంబంధం పెట్టుకోవడం మస్క్ కు సాధారణంగా మారింది. 2013 లో స్పేస్ ఎక్స్ కంపెనీలో ఉద్యోగం మానేసిన ఓ మహిళ సంచలన ఆరోపణలు చేసింది. తనకు పిల్లలను కనివ్వాలంటూ మస్క్ ప్రతిపాదించాడని ఆరోపించింది. తన సంస్థలలో పనిచేసే మరో ఇద్దరు ఉద్యోగినులతో మస్క్ కు వివాహేతర సంబంధం ఉందనే ఆరోపణలు కూడా అప్పట్లో వినిపించాయి. ఇక న్యూరాలింక్ ప్రాజెక్ట్ హెడ్ బాధ్యతలు చూస్తున్న జెలిస్ కూ మస్క్ నుంచి ఇదే తరహా ప్రతిపాదన ఎదురైందట. దానికి ఓకే చెప్పిన జెలిస్.. 2021లో కవల పిల్లలకు, తాజాగా మరో మగ బిడ్డకు జన్మనిచ్చింది.

# తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

మొదటి పేజి తరువాయి

ఒక చారిత్రాత్మక అడుగు వేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతులు మరియు కూలీలతో సహా అణగారిన సమాజాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తుంది. దీనికి ఉదాహరణ తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ ఉన్నా, అది పెట్టుబడిదారుల కోసం కాకుండా భారతీయుల కోసం డబ్బును ఖర్చు చేస్తుందని రాహుల్ చెప్పారు.తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతుల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. ఆ హామీని నెరవేరుస్తూ రైతుల రుణాలను మాఫీ చేస్తామని మన తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో అప్పుల్లో ఉన్న 40 లక్షల మంది రైతులకు ఊరట లభించనుంది. దేశంలోని సంపద అంతా దేశ ప్రజలకే చెందుతుందని, దానిని ప్రజల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో రైతుల రుణాలను కూడా మాఫీ చేశాం. కేంద్రంలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు దేశవ్యాప్తంగా రైతుల రూ.72 వేల కోట్ల రుణాలను మాఫీ చేశారు. రైతులు, కూలీలు, గిరిజనులు, దళితులు, బడుగు, బలహీనవర్గాల, మధ్యతరగతి వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.శుక్రవారం మీడియాతో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు 15లోపు రైతుల రుణాలను మాఫీ చేస్తామన్నారు. ఈ రుణమాఫీ వల్ల ప్రభుత్వ ఖజానాపై దాదాపు రూ.31,000 కోట్ల అదనపు భారం పడనుంది.

## భూమి వైపు దూసుకొస్తున్న గ్రహశకలం..

# ఢీ కొట్టే చాన్స్ 72 శాతం

ఢిల్లీ: అంతరిక్షంలో గమ్యం లేకుండా తిరిగే గ్రహశకలం ఒకటి మన భూమి వైపు దూసుకొస్తోందని నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) శాస్త్రవేత్తలు వెల్లడించారు. తాజాగా ఈ గ్రహశకలం ఉనికిని గుర్తించినట్లు తెలిపారు. అయితే, దీని పరిమాణం ఎంతనేది ఇంకా తెలియరాలేదని, భూమిని ఢీ కొట్టే ముప్పు మాత్రం 72 శాతం ఉందని చెప్పారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ గ్రహశకలం 2038 జులై 12న భూమిని ఢీ కొట్టే ప్రమాదం ఉందని వివరించారు. ప్రస్తుతానికి ఈ ముప్పును తప్పించేందుకు నాసా దగ్గర ఎలాంటి మార్గం లేదని పేర్కొన్నారు. అంతరిక్షంలోని గ్రహశకలాల వల్ల మన భూమికి ఏర్పడే ముప్పును అంచనా వేయడం, ముప్పును తప్పించేందుకు అనుసరించాల్సిన వ్యూహాల కోసం శాస్త్రవేత్తలు డబుల్ ఆస్టరాయిడ్ రీడైరెక్షన్ టెస్ట్ (డార్ట్) మిషన్ ను ఆవిష్కరించారు. ఈ విధానం ద్వారానే ప్రస్తుత ముప్పును గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు గత ఏప్రిల్ లో బైనియల్ ప్లానిటరీ డిఫెన్స్ ఇంటరాజెన్సీ టేబుల్ టాప్ ఎక్సర్ సైజ్ నిర్వహించారు. సమీప భవిష్యత్తులో గ్రహశకలాల వల్ల భూమికి ఎలాంటి ముప్పులేకున్నా.. గ్రహశకలాలను ఎదుర్కోవడానికి సమాయత్తం అయ్యేందుకే ఈ ఎక్సర్ సైజ్ చేపట్టినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఫలితాలను ఈ నెల 20న నాసా విడుదల చేసింది. ఈ సమ్మరీని పరిశీలించిన జాన్ హాప్కిన్స్ శాస్త్రవేత్తలు.. భూమి వైపు దూసుకొస్తున్న ఆస్టరాయిడ్ ను గుర్తించారు.

# మిత్రదేశం సంచలనం..!!

మొదటి పేజి తరువాయి

ఫండమెంటలిజం, సరిహద్దు శాంతియుత నిర్వహణపై పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని నిర్ణయించాం. హిందూ మహాసముద్ర ప్రాంతంపై మా దార్శనికత ఒక్కటే. ఇండో-పసిఫిక్ ఓషన్స్ ఇనిషియేటివ్ లో చేరాలన్న బంగ్లాదేశ్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. బిమ్ స్టెక్, ఇతర ప్రాంతీయ, అంతర్జాతీయ వేదికలపై మా సహకారాన్ని కొనసాగిస్తాం' అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.రెండు దేశాల మధ్య భారత కరెన్సీల వ్యాపారం ప్రారంభమైంది. భారత్-బంగ్లాదేశ్ మధ్య గంగా నదిపై ప్రపంచంలోనే అతి పొడవైన రివర్ క్రూయిజ్ విజయవంతంగా పూర్తయింది. భారత్- బంగ్లాదేశ్ మధ్య తొలి సీమాంతర స్నేహపూర్వకమైన పైప్ లైన్ పూర్తయింది. భారత గ్రిడ్ ద్వారా నేపాల్ నుంచి బంగ్లాదేశ్ కు విద్యుత్ ఎగుమతి, ఇంధన రంగంలో ఉప ప్రాంతీయ సహకారానికి మొదటి ఉదాహరణగా నిలిచింది. ఏడాదిలోనే ఇన్ని రంగాల్లో ఇంత పెద్ద కార్యక్రమాలు అమలు చేయడం సంబంధాల వేగాన్ని, స్థాయిని ప్రతిబింబిస్తోందని మోడీ అన్నారు.కనెక్టివిటీ, వాణిజ్యం, సహకారంపై ఇరు దేశాలు దృష్టి సారించాయని ప్రధాని తెలిపారు. రెండు దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను ఉత్తేజితం చేసేందుకు డిజిటల్, ఎనర్జీ కనెక్టివిటీపై దృష్టి సారిస్తాయని చెప్పారు.ఆర్థిక సంబంధాలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు సీఈపీఏపై చర్చలు జరిపేందుకు ఇరు పక్షాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. 54 నదులు భారతదేశం, బంగ్లాదేశ్ తో కలుపుతాయని, వరద నిర్వహణ, ముందస్తు హెచ్చరిక, తాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఇరువురం సహకరించుకున్నాము. 1996 నాటి గంగానది జలాల ఒప్పందం పునరుద్ధరణపై సాంకేతిక స్థాయి చర్చలు ప్రారంభించాలని నిర్ణయించాం. బంగ్లాదేశ్ లోని తీస్తా నది పరిరక్షణ, నిర్వహణ కోసం సాంకేతిక బృందం త్వరలో బంగ్లాదేశ్ లో పర్యటిస్తుందని భారత ప్రధాని మోదీ తెలిపారు.హరిత భాగస్వామ్యం, డిజిటల్ భాగస్వామ్యం, బ్లూ ఎకానమీ, అంతరిక్షంతో కూడిన భవిష్యత్ విజన్ ను భారత్, బంగ్లాదేశ్ సిద్ధం చేశాయని ప్రధాని అన్నారు.గతేడాది 10 సార్లు కలిసి చర్చలు జరిపాం. అయితే, ఈ సమావేశం ప్రత్యేకమైనది, ఎందుకంటే బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా మా ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి రాష్ట్ర అతిథి' అని మోడీ అన్నారు. బంగ్లాదేశ్ కు భారత్ ప్రధాన పొరుగుదేశం, నమ్మకమైన మిత్రదేశమని ప్రధాని హసీనా అన్నారు. భారత్ తో సంబంధాలకు బంగ్లాదేశ్ ఎంతో విలువనిస్తుందని ఆమె పేర్కొన్నారు. తమ దేశానికి రావాలని ప్రధాని మోడీని ఆమె ఆహ్వానించారు. 'మేం ఏం చేశామో, ఏం చేయాలనుకుంటున్నామో చూడటానికి బంగ్లాదేశ్ కు రండి' అని ఆమె మోడీని కోరారు.

# బోనాల నిర్వహణకు రూ. 20 కోట్లు

మొదటి పేజి తరువాయి



నిర్వహించేందుకు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉత్సవ కమిటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరికొన్ని రోజుల్లో బోనాల ఉత్సవాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో జిహెచ్ఎంసి పరిధిలోని దేవాదాయ శాఖ కమిషనర్లతో మంత్రి సురేఖ సెక్రటేరియట్ లోని తన కార్యాలయంలో సమీక్షను చేపట్టారు. బోనాల ఉత్సవ ఏర్పాట్లు, బడ్జెట్ కేటాయింపు తదితర అంశాల పై మంత్రి సురేఖ ఈ సందర్భంగా చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్లు కృష్ణవేణి, బాలాజీ, సంధ్యారాణి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, హైదరాబాద్ సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరిలోని ప్రధాన దేవాలయాలతో పాటు ఇతర దేవాలయాల్లో బోనాల నిర్వహణకు ప్రభుత్వం రూ. 20 కోట్లు మంజూరు చేశారని ప్రకటించారు. దేవాలయాల అలంకరణ, పట్టు వస్త్రాలు కొనుగోలు, బోనాల సమాచారాన్ని తెలిపే పుస్తకాల ముద్రణ, అంబారీ నిమిత్తం ఏనుగు సేవల వినియోగం, విద్యుత్, సాంస్కృతిక, సమాచార ప్రజాసంబంధాల శాఖ ప్రచారం తదితర ఖర్చుల కోసం ఈ మొత్తాన్ని వినియోగించనున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. ఈ ఏడాది బోనాల నిర్వహణ నిమిత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఛైర్మన్ గా రాష్ట్రస్థాయి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. దేవాదాయ శాఖ మంత్రి అయిన తాను, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇంచార్జ్ మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, రాజ్యసభ ఎంపి అనిల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సభ్యులుగా, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి సభ్యులు/కన్వీనర్ గా మొత్తంగా ఏడుగురితో కూడిన కమిటి బోనాల ఉత్సవ నిర్వహణా బాధ్యతలను చేపడుతుందని మంత్రి సురేఖ తెలిపారు. ఇతర ప్రధాన దేవాలయాలకు ఉత్సవ కమిటీల ఎంపిక ప్రక్రియ రెండు మూడు రోజుల్లో పూర్తవుతుందని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టను చాటేలా బోనాలను నిర్వహించాలని ఈ సందర్భంగా మంత్రి సురేఖ అధికారులకు సూచించారు. జోగినీల బోనాల సమర్పణ సమయంలో ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, వారికి ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పిల్లలు, వృద్ధుల విషయంలో జాగ్రత్తవహించాలని అన్నారు. బోనాల ఉత్సవాలను ప్రదర్శించేలా హోర్డింగ్ లు, ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, బోనాల ఉత్సవాలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రసారమాధ్యమమైన డిడి యాదగరి ఛానల్ లో లైవ్ ప్రసారాలు సాగేటట్లు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఏనుగు తరలింపు పై ఆరా తీశారు. ఢిల్లీ కేంద్రంగా తెలంగాణ భవన్ లో తెలంగాణ ఖ్యాతి ఇనుమడించేలా ఉత్సవాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ పనుల నిమిత్తం అవసరమయ్యే నిధుల కేటాయింపు పై మంత్రి అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలే కేంద్రంగా ఈ యేడాది బోనాలను నిర్వహిస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# 24న ఏపీ కేబినెట్ భేటీ..!!

మొదటి పేజి తరువాయి



అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుపై మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిసింది. అలాగే ఏపీ ఆర్థిక పరిస్థితిపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. సహచర మంత్రుల తో చర్చించనున్నారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఎనిమిది శ్వేతపత్రాలు విడుదల చేయాలని టీడీపీ కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.ఇక వీటితో పాటుగా ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి అనేక హామీలు ఇచ్చింది. ఈ హామీల అమలుపైనా చర్చించనున్నట్లు తెలిసింది. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలుపై చర్చించే అవకాశం ఉంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని నెలరోజుల్లో అమలు చేస్తామని ఏపీ రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. 15 రోజుల్లోగా కమిటీని వేసి.. పొరుగు రాష్ట్రాల్లో అమలవుతున్న విధానంపై అధ్యయనం జరుపుతామని ఆయన తెలిపారు. కమిటీ నివేదిక సమర్పించిన అనంతరం నెలరోజుల్లో ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలుపైనా కేబినెట్ భేటీలో చర్చించే అవకాశం ఉంది.అలాగే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఐదు కీలక ఫైళ్లపై సంతకాలు చేశారు. మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్ల ఏర్పాటు, సామాజిక పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, నైపుణ్య గణనపై సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలో కేబినెట్ భేటీలో వీటికి మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. అలాగే కేబినెట్ భేటీలో చర్చించాల్సిన అంశాలపై ప్రతిపాదనలను వివిధ శాఖల నుంచి ఇప్పటికే సేకరించినట్లు సమాచారం. వీటిని క్రోడీకరించి మంత్రివర్గం సమావేశం ఎజెండాను రూపొందించనున్నారు.

# తన వారసుడిగా మేనల్లుడు ఆకాశ్ ఆనంద్ ను ప్రకటించిన బీఎస్పీ అధినేత్రి మాయావతి

ఢిల్లీ: బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జాతీయ అధ్యక్షురాలు మాయావతి తన రాజకీయ వారసు డిగా మేనల్లుడు ఆకాశ్ ఆనంద్ ను ప్రకటించారు. ఆకాశ్ ఆనంద్ తాజాగా బీఎస్పీ జాతీయ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించనున్నారు. మాయావతి వారసుడిగా ఆకాశ్ ఆనంద్ ఎంపిక వివరాలను బీఎస్పీ నేత సర్వర్ మాలిక్ వెల్లడించారు. ఇటీవలి లోక్ సభ ఎన్నికల్లో బీఎస్పీ ఒక్క స్థానం కూడా గెలవలేక చతికిలపడింది. ఈ నేపథ్యంలో, పార్టీ భవితవ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మాయవాతి నేడు లక్నోలో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఆకాశ్ ఆనంద్ సహా జాతీయ స్థాయి నేతలతో పాటు, అన్ని రాష్ట్రాలకు చెందిన బీఎస్పీ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే... మేనల్లుడు ఆకాశ్ ఆనంద్ ను మాయావతి తన రాజకీయ వారసుడిగా ప్రకటించడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ ఆమె ఓసారి అధికారికంగా ప్రకటించారు. అయితే, ఇటీవల ఎన్నికల ముందు అతడిని రెండు హోదాల నుంచి తొలగించారు. ఆత్మాభిమానం, ఆత్మగౌరవం అనే అంశాల ప్రాతిపదికగా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తిగా తాను, కాన్షీరామ్ కలిసి పార్టీని ఏర్పాటు చేసి, అందుకోసం తమ జీవితాలను సైతం త్యాగం చేశామని మాయావతి ఎన్నికల ముందు పేర్కొన్నారు. ఈ దిశగా పార్టీ విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్ ను తన రాజకీయ వారసుడి హోదా నుంచి, పార్టీ జాతీయ సమన్వయకర్త పదవి నుంచి తప్పిస్తున్నానని ప్రకటన చేశారు. అతడు పరిణతి సాధించే వరకు ఈ ప్రకటన వర్తిస్తుందని ఆమె వెల్లడించారు. రెండు వర్గాల మధ్య విద్వేషం పెంపొందిస్తున్నాడన్న ఆరోపణలతో పాటు, పలు ఇతర అభియోగాలతో ఆకాశ్ ఆనంద్ పై ఉత్తరప్రదేశ్ లోని సీతాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. దాంతో అతడిపై వేటు వేస్తూ మాయావతి నిర్ణయం తీసుకున్నారు. ఈ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీఎస్పీ 424 మంది అభ్యర్థులను బరిలో దించింది. వారిలో ఒక్కరు కూడా గెలవలేదు. ఈ క్రమంలో... రెండు హోదాల నుంచి తొలగించిన కొన్ని రోజులకే, మాయావతి తన మేనల్లుడికి అవే హోదాలను తాజాగా తిరిగి కట్టబెట్టారు.

## భూమి వైపు దూసుకొస్తున్న గ్రహశకలం..

# ఢీ కొట్టే చాన్స్ 72 శాతం



ఢిల్లీ: అంతరిక్షంలో గమ్యం లేకుండా తిరిగే గ్రహశకలం ఒకటి మన భూమి వైపు దూసుకొస్తోందని నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) శాస్త్రవేత్తలు వెల్లడించారు. తాజాగా ఈ గ్రహశకలం ఉనికిని గుర్తించినట్లు తెలిపారు. అయితే, దీని పరిమాణం ఎంతనేది ఇంకా తెలియరాలేదని, భూమిని ఢీ కొట్టే ముప్పు మాత్రం 72 శాతం ఉందని చెప్పారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ గ్రహశకలం 2038 జులై 12న భూమిని ఢీ కొట్టే ప్రమాదం ఉందని వివరించారు. ప్రస్తుతానికి ఈ ముప్పును తప్పించేందుకు నాసా దగ్గర ఎలాంటి మార్గం లేదని పేర్కొన్నారు. అంతరిక్షంలోని గ్రహశకలాల వల్ల మన భూమికి ఏర్పడే ముప్పును అంచనా వేయడం, ముప్పును తప్పించేందుకు అనుసరించాల్సిన వ్యూహాల కోసం శాస్త్రవేత్తలు డబుల్ ఆస్టరాయిడ్ రీడైరెక్షన్ టెస్ట్ (డార్ట్) మిషన్ ను ఆవిష్కరించారు. ఈ విధానం ద్వారానే ప్రస్తుత ముప్పును గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు గత ఏప్రిల్ లో బైనియల్ ప్లానిటరీ డిఫెన్స్ ఇంటరాజెన్సీ టేబుల్ టాప్ ఎక్సర్ సైజ్ నిర్వహించారు. సమీప భవిష్యత్తులో గ్రహశకలాల వల్ల భూమికి ఎలాంటి ముప్పులేకున్నా.. గ్రహశకలాలను ఎదుర్కోవడానికి సమాయత్తం అయ్యేందుకే ఈ ఎక్సర్ సైజ్ చేపట్టినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఫలితాలను ఈ నెల 20న నాసా విడుదల చేసింది. ఈ సమ్మరీని పరిశీలించిన జాన్ హాప్కిన్స్ శాస్త్రవేత్తలు.. భూమి వైపు దూసుకొస్తున్న ఆస్టరాయిడ్ ను గుర్తించారు.

# వైసీపీ ఆఫీసు బిల్డింగ్ కూల్చివేత - నిజాలు

మొదటి పేజి తరువాయి

డొక్కా మాణిక్య వర ప్రసాద్ 05.01.2023న తాడేపల్లి సర్వే నెం. 202/ఏ బోట్ యార్డు స్థలం వైసీపీ ఆఫీసుకు కేటాయించాలని దరఖాస్తు చేశారు. తెనాలి సబ్ కలెక్టర్ 01.02.2023న ప్రపోజల్ పంపిస్తూ సి.ఆర్.డి.ఏ వారు 5.35 ఎకరాలు సీడ్ యాక్సస్ రోడ్డు కోసం మార్కింగ్ చేశారని ఈ భూమిని కేటాయించాలంటే ఇరిగేషన్ శాఖ అనుమతి కావాలని నివేదించారు. సిసిఎల్ఏ 02.02.2023నే దానిని ప్రభుత్వానికి సిఫారసు చేశారు. 07.02.2023వ తేదిన ఇరిగేషన్ శాఖ అనుమతులు తీసుకోకుండానే దీనిని కేబినెట్ లో పెట్టి ఆమోదం తీసుకున్నారు.16.02.2023న జిఓ నెం. 52 విడుదల చేస్తూ "ఇరిగేషన్ శాఖ అనుమతి తీసుకోవాలని" అంతకుముందే వైసీపీ ఆఫీసు కోసం కొరిటపాడులో ఇచ్చిన 98 సెంట్ల స్థలాన్ని (జిఓ నెం. 362, తేది. 18.05.2022) వెనకకు తీసుకోవాలని నిర్దేశించారు.అప్పటికే 02.02.2023న ఇరిగేషన్ శాఖ ఛీఫ్ ఇంజినీర్ సి. నారాయణ రెడ్డి ప్రభుత్వానికి లేఖ రాస్తూ సర్వే నెం. 202/ఏ లోని బోటు యార్డ్ స్థలం పార్టీ ఆఫీసులకు ఇవ్వడం సుప్రీంకోర్టు గతంలో ఇచ్చి తీర్పులకు విరుద్ధమని, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో సచివాలయం కోసం ఇటువంటి స్థలాన్ని ఇచ్చిన కేసు ఇంకా విచారణలో ఉందని దానిని ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పారు. ఆయన తన నివేదికలో ఆ సర్వే నంబర్లోని మొత్తం స్థలం 19 ఎకరాలు అని అందులో 9 ఎకరాలలో కాలవ పారుతుందని మరొక 5 ఎకరాలు అమరావతి సీడ్



యాక్సిస్ రోడ్డుకి రెవెన్యు శాఖ కోరిందని మూడు ఎకరాలు మాత్రమే మిగిలిందని అది కూడా నది తీర ప్రాంతమని తెలియజేశారు. ఆ మిగిలిన స్థలంలో ఇరిగేషన్ శాఖ తరఫున శిక్షణ మరియు పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పుతున్నామని కావున వైసీపీ పార్టీ ఆఫీసుకు ఇవ్వడం సాధ్యం కాదని చెప్పారు.ఈ లెటర్ ను ఉటంకిస్తూనే పార్టీ ఆఫీసుకు స్థలాన్ని కేటాయించడం ఆ జిఓలోనే ఇరిగేషన్ శాఖ అనుమతి తీసుకోవాలని నిర్దేశించడం అప్పటి ప్రభుత్వ పెద్దల ఒత్తిడిని ఎత్తి చూపుతుంది.జిఓను అనుసరించి ఇరిగేషన్ శాఖ అనుమతులను తీసుకోవాల్సిన సిసిఎల్ఏ గానీ, కలెక్టర్ గానీ ఆ విషయాన్ని పట్టించుకోకుండా తాహశీల్దార్‌కు ఎండార్స్.మెంట్ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. తాహశీల్దార్ గారు 31.03.2023న స్థలాన్ని ఇరిగేషన్ అనుమతి లేకుండానే వైసీపీ పార్టీకి అప్పగించేశారు.భవన నిర్మాణానికి సి.ఆర్.డి.ఏ నుంచి ఏ విధమైన అనుమతులు లేకుండానే మొదలు పెట్టి కొనసాగించారు. ఇరిగేషన్ శాఖ అనుమతి తీసుకోనందున భూమి కొరకు ఏ విధమైన లీజు ఒప్పందం కూడా కుదుర్చుకోలేదు. ఇది పూర్తి అధికార దుర్వినియోగం.దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు, సమాచార హక్కు చట్టం క్రింద దరఖాస్తులు ప్రజలు దాఖలు చేశారు. ఆ ఒత్తిడికి తలొగ్గి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ వారు 20.05.2024న వైసీపీ పార్టీ వారికి షోకాజ్ నోటీసు ఇస్తూ ఇరిగేషన్ శాఖ అనుమతులు తీసుకోవాలని కోరారు.వైసీపీ సమాధానం రాకపోవడం వల్ల తిరిగి 01.06.2024న మరొక సారి నోటీసులు జారీ చేశారు. అంటే కౌంటింగ్ తేది. 04.06.2024కు ముందే ఇది జరిగింది. సమాధానం వైసీపీ ఇవ్వలేదు.ఈ నేపథ్యంలో 14.06.2024న కూల్చివేత ఉత్తర్వులను తాడేపల్లి మున్సిపల్ కమీషనర్ వారు జారీ చేశారు.కోర్టుకు సమర్పించిన పత్రాల ప్రకారం 10.06.2024న నోటీసు ఇస్తూ భవనం నిర్మిస్తున్న రాంకీ ఇన్ ఫ్రా సంస్థ మరియు వైసీపీ పార్టీ వారికి కూల్చివేత నోటీసులు ఇవ్వడం జరిగింది. 20.06.2024 వరకు సమాధానం రాలేదు.

## అంగన్వాడీలు ప్రీ ప్రైమరి స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు



నందిగామ (గౌతమ్ న్యూస్ ): ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం, కొడవటికల్లు గ్రామంలో అంగనవాడి గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు,నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో చందర్లపాడు మండలం, కొడవటికల్లు గ్రామంలో అంగనవాడిలు ప్రీ ప్రై మరి స్కూల్లో గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిపించారు, సిడిపిఓ భాగ్య రేణుక ఆధ్వర్యంలో నిర్వహించారు శనివారం కొడవటికల్లు గ్రామంలో అంగనవాడి సెంటర్లో విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీలత మరియు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ మరియు లబ్ధిదారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## లింగాలపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మీ పేరంటాలమ్మ అమ్మవారి మొక్కులు తీర్చుకున్న నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి



నందిగామ (గౌతమ్ న్యూస్ ): నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మీ పేరంటాలమ్మ అమ్మవారి ఆలయం లో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ విజయాన్ని ఆకాంక్షిస్తూ మొక్కుకున్న మొక్కులను జనసేన నాయకులు వీర మహిళలు జనసైనికులతో కలసి మొక్కులు తీర్చుకున్న నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి



## దుర్గమ్మ ఆగ్రహంతో వైసీపీకి అధికారం దూరం

### రాష్ట్రంలో రాక్షసుడి రాక్షస పాలన పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది





నందిగామ (గౌతమ్ న్యూస్ ): గత ఐదేళ్ళలో పేరుకు ప్రజాపాలన.. కానీ చేసింది మాత్రం ప్రజల సొమ్మును దోచుకోవడం.. అని నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఆదివారం నందిగామ పట్టణం 16వ వార్డులో శ్రీ కనకదుర్గమ్మ తల్లి బోనాల మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, వైసీపీ పార్టీ అవసరాల కోసం ప్రభుత్వ భూములను చవకగా కొట్టేసి.. నిబంధనలు పాటించకుండా పార్టీ కార్యాలయాలను నిర్మాణం చేయడం.. ఇది గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజాపాలన మాటున జరిగిందని మండిపడ్డారు. దుర్గమ్మ ఆగ్రహంతో వైసీపీకి అధికారం దూరమై, రాష్ట్రంలో రాక్షసుడి రాక్షస పాలన పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, పట్టణ పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజ్ కి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

### జ్యూడిషియల్ విచారణ జరిపించి దోషులను శిక్షించాలి.

### ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్ , జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ కె. ఖయ్యూం.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్ ): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలోని సిపిఐ విఎంఎ పట్టణ కమిటీ సమావేశంలో నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని, నీట్ పేపర్ లీకేజీ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలని భద్రాద్రి కొత్తగూడెం ఏ ఐ వై ఎఫ్ (అఖిల భారత యువజన సమాఖ్య) జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్ , జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే ఖయ్యూం ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 5వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్షను దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు రాశారని, జూన్ 4న విడుదలైన నీట్ ఫలితాలలో ఎన్నడూ లేని విధంగా 67 మందికి 720/720 మార్కులు వచ్చాయని, టాప్ స్కోర్ వచ్చిన 67 మందిలో 6గురు హర్యానా లోని ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయడంతో పలు అనుమానాలు తలెత్తాయని అన్నారు. నీట్ పరీక్ష కు ఒక రోజు ముందే మే 4న పక్కా ప్లాన్ ప్రకారం పేపర్ లీక్ చేయడం, ఇందుకోసం బీహార్ కు చెందిన ముఠా 35 మంది విద్యార్థుల నుండి రూ. 30 లక్షల చొప్పున భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు తేలిందన అన్ని విధాలుగా విచారణ చేయాలని వాళ్ళు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎస్.కె రసూల్ పాషా, మజ్జిగ రణధీర్, వెంకట్, శ్రీనివాస్, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్ ): వచ్చే నెల 7న వరంగల్ లో జరిగే 30 ఏళ్ల మాదిగల ఆత్మగౌరవ కవాత్ జయప్రదం చేయాలని కొమ్ము చెన్నకేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కోరారు, ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్తల ఆధ్వర్యంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు కల్పించిన రిజర్వేషన్లు ఎస్సీ లోని అన్ని ఉపకులాలకు జనాభా నిష్పత్తి ప్రకారంగా పంపిణీ జరగాలని అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాలకు పురుడుబోసిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించి జులై 7 నాటికి. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడి నేటికీ 30 సంవత్సరాలు కావస్తుందని అన్నారు, మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీ ఉద్యమం ప్రారంభించింది కేవలం మాదిగల కోసమే కాకుండా సమాజంలో అన్ని వర్గాల ప్రజా సమస్యల మీద వృద్ధులు వికలాంగులు వితంతులు పెన్షన్ల పెంపు కోసం మరియు గుండె జబ్బు చిన్నారుల ఉచిత వైద్యం కోసం చేసినపోరాట మే ఆరోగ్యశ్రీ కార్డు రూపకల్పనకు దారిదీసిందని తెలిపారు ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటమే సమాజంలో అన్ని వర్గాలకు మేలు కలిగిందని తెలిపారు , మాదిగల చిరకాల కోరిక తమ లక్ష్యసాధనైనా ఎస్సీ వర్గీకరణకు అతి త్వరలోనే నూతనంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్డీఏ ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జులై 7 నాటికి ఎమ్మార్పీ శ్రేణులు గ్రామ మండల పూర్తిస్థాయి కమిటీలను పూర్తిచేసుకుని నల్ల డ్రెస్ కోడ్ తో జూలై 7న వరంగల్లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతుకు లక్షలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో గట్టుస్వామి మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ ఎంఎస్ వనపర్తి జిల్లా కో కన్వీనర్ ఏడవలి భాస్కర్, చెన్నయ్య మాదిగ ఎస్సీ ఉపకులాల రాష్ట్ర కార్యదర్శి చెన్నయ్య మాదిగ, కృష్ణయ్య, శ్రీనివాసులు, నాగరాజు మాదిగ, కృష్ణయ్య నాగన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు,

## వరుణ దేవుని కోసం రైతు ఎదురుచూపు!!

### మొఖం చాటేసిన వర్షాలు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్ ): తెలంగాణ రాష్ట్రంలో అనుకున్న సమయాన్ని కంటే ముందు నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించినప్పటికీ వర్షాలు రైతుల కు ఆశ చూపించి మురిపించి మొఖం చాట్ చేయడంతో రైతులు ప్రతిరోజు వరణ దేవుని కోసం ఎదురుచూస్తున్నారు, ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినప్పటికీ సకాలంలో వర్షాలు వచ్చినప్పటికీ మళ్లీ వర్షం జాడ కనిపించకపోవడంతో దుక్కి దున్ని విత్తనాలు వేసే సమయంలో రైతులకు నిరాశ కలిగింది, ఈసారి వర్షాలు పుష్కలంగా ఉన్నప్పటికీ మొదట ఆర్భాటంగా ఎగువన కురిసిన వర్షాల వల్ల జూరాల తుంగభద్ర, కృష్ణమ్మ లో నేటి ప్రవాహం పెరిగినప్పటికీ మళ్లీ నెమ్మదిగా తగ్గుముఖం పట్టింది, వాతావరణ శాఖ లెక్కల ప్రకారం ఈ సంవత్సరం వర్షాలు ఆశించిన మేర ఉంటాయని ప్రకటించినప్పటికీ సకాలంలో వర్షం రాకపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టపోయే ప్రమాదం నెలకొన్నది, ఒకపక్క ప్రభుత్వం రైతులకు సకాలంలో ఎరువులు పంట రుణాల కోసం బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించకపోవడం రైతు భరోస నిధులు కూడా సకాలంలో ఇవ్వకుండా క్యాబినెట్ సబ్ కమిటీ పేరుతోన కాలయాపన చేస్తుందని విమర్శలు వస్తున్నాయి, ఒక పక్క కౌలు రైతులు పెట్టుబడుల కోసం అప్పులు తెలుసుకొని తిప్పుతూ తన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు, ప్రభుత్వం కౌలు రైతులకు ఏ విధంగా రైతు భరోసనిధులు చెల్లిస్తుందో స్పష్టత తెలియజేయాలని కౌలు రైతులు కోరుతున్నాను, పట్టా కరిగిన భూములు కలిగిన యజమానులు కౌలు రైతులకు పత్రాలు కానీ ఎలాంటి అప్పిడివేట్ రాయించి ఇవ్వడం లేదని పలువురు రైతులు అంటున్నారు, రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు నెలలో మాఫీ చేస్తే బ్యాంకులు ఎప్పుడు రైతులకు మళ్ళీ తిరిగి రుణాలు చెల్లిస్తారు అర్థం కావడంలేదని రైతులు అంటున్నారు, వెంటనే రైతు భరోసానిధులను ఆలస్యం చేయకుండా పట్టా కలిగినప్పుడు యజమానులకు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా మెజార్టీ రైతులు డిమాండ్ చేస్తున్నారు, ప్రభుత్వం రైతు భరోసనిధులతో పాటు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ పథకంలో ఎలాంటి షరతులు కొర్రీలు పెట్టకుండా సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని రైతుల కొడుతున్నారు, వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టపోయే రైతులకు ప్రభుత్వం పంట ఇన్సూరెన్స్ పథకాలు వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు,

## మాకొద్దీ ముతవల్లి అంటున్నా నందిగామ ముస్లిమ్ సోదరులు



నందిగామ (గౌతమ్ న్యూస్ ): నందిగామ పట్టణం నందిగామ పరిసర ప్రాంత మైనార్టీ ముస్లిం సోదరులు ప్రతి శు క్రవారం మసీదుల్లో నమాజ్ చదువుకొని ప్రార్థనలు చేయటం సాంప్రదాయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు ఐదు పూట్ల నమాజ్ చదువుతూ, అలానే శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు, పండగల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేస్తా ఉంటారు, ఈ ప్రార్థనల సమయ సందర్భాలలో, ఆయా సామాజిక వర్గాలలో,ముఖ్యంగా మసీదులలో సమయాలను వెచ్చించే వాళ్ళని ముతవల్లిలుగా,ఆ సామాజిక వర్గంలో ఉండేటటువంటి, వ్యక్తుల గురువర్యుల నిర్ణయాలను బట్టి, ఎవరిలోనైనా,తారతమ్యాలు ఉన్న భేదాభిప్రాయాలు ఉన్న వాళ్ళందరికీ నచ్చచెప్పి ఏకతాటిపై తీసుకువచ్చి ఆయా సామాజిక వర్గంలో ఐక్యతను నింపే వ్యక్తులను ముతవల్లి అనే పదంతో పిలుస్తారు (ధర్మకర్త ) ముతవల్లి అంటే ధర్మకర్త. ఈ రకంగా ముస్లిం సామాజిక వర్గంలో తానే ఒక పెద్దదిక్కుగా ఉండి ఏ సమస్య వచ్చినా నేను మీకు అండగా ఉంటాను ఎప్పుడు ఏం కావాలన్నా మతసామరస్యంగా మీ ముందుకు వచ్చి మీ అందరికీ సలహాలు సూచనలు ఇచ్చి మీ ముందుండి ముస్లిం సామాజిక వర్గాన్ని ఉన్నతమైనటువంటి స్థానంలో నిలబెట్టే వాళ్ళని మతవల్లిలుగా ఎన్నుకుంటారు ., నందిగామ పరిసర ప్రాంతంలో గడిచిన 15 సంవత్సరాలు పైబడి నందిగామ పట్టణంలోని జుమ్మా మసీద్ (పెద్ద మసీదు) లో ముతవల్లి గా తనంతట తాను ప్రకటించుకొని కొనసాగుతున్నటువంటి ఒక నియంతృత్వ ధోరణి కలిగినటువంటి వ్యక్తి, ముస్లిం సామాజిక వర్గంలో అనేక భేదాభిప్రాయాలను సృష్టిస్తూ పెద్ద మసీదు, మరియు



మిగతా నాలుగు మసీదులు మొత్తం ఐదు మసీదులకు సంబంధించిన, ఏ సమాచారాన్ని కూడా ఎవరికీ చేరవేయ్య కుండా ఎవరిని సంప్రదించకుండా ముస్లిం మత సాంప్రదాయాలను సైతం వెక్కిరిస్తూ ఏ పండగ వచ్చినా ఏ శుక్రవారం వచ్చినా ఏ సందర్భం వచ్చిన తన ఇష్టానుసారం నిర్ణయాలను ప్రకటిస్తు గడిచిన 15 సంవత్సరాల నుండి నందిగామ పట్టణంలో అనేక నియంతృత్వ ధోరణి కలిగినటువంటి పనులను కొనసాగిస్తూ వస్తున్న వ్యక్తిని మాకొద్దు ఈ ముతువల్లి అంటున్న నందిగా ముస్లింలు, ఇతను ముత్తవల్లిగా కొనసాగడానికి ఏం అర్హత ఉందని చెప్పి అడుగుతున్న కొంతమంది ముస్లింలు, ఇతను ఏనాడు కూడా ఐదు పూట్ల నమాజ్ చదవడం గానీ, గురువర్యులు ధరించినటువంటి లాల్చీ,పైజామా, ఈ రకంగా కూడా ఇతను ధరించకుండా ముస్లిం సంప్రదాయ బద్ధమైనటువంటి విషయాలలో అన్నీ తానై నడిపిస్తూ నేనే నియంత నేను చెప్పిందే మీరు వినాలని అనే ధోరణి చేస్తూ, ముతవల్లి అంటే సాంప్రదాయ బద్ధమైనటువంటి దుస్తులను కాదని తన ఇష్టానుసారంగా వ్యవహారాలు చేస్తూ మసీదులకు మాయని మచ్చ పవిత్రమైనటువంటి జుమ్మా మసీదులో తన ఇష్టానుసారమైనటువంటి కార్యకలాపాలు కొనసాగిస్తూ నియంతృత్వ, ధోరణి చేస్తున్నాడని చాలామంది ముస్లింలకు తెలియజేశారు ఈ రకమైనటువంటి ధోరణి కలిగిన ముస్లిం మతపెద్దగా వ్యవహరించేటటువంటి వ్యక్తి మతవల్లిగా కొనసాగడానికి అనర్హుడని ఇతని ఏ రకంగా కూడా ముతవల్లిగా పనికిరాడని , అనేకమంది అనేక సందర్భాల్లో తెలియజేసిన వాళ్ళని బెదిరింపులకు గురి చేసి, వాళ్ల నోరులను నొక్కి వేసి, అతని ఇష్టానుసారంగా గడిచిన దశబ్ద కాలంగా ఇతను చేస్తున్నరాచకాలను చాలామంది ఖండించిన వాళ్లని ఏనాటికి కూడా లెక్కచేయకుండా తనకి రాజకీయా అండ పుష్కలంగా ఉన్నాయని చెప్పేసి ఇంతకాలం ఇతను ఈ రకమైనటువంటి ధోరణిలో ను కార్యకలాపలు కొనసాగిస్తున్నాడని తెలియజేశారు, ఇతను ముతవల్లి స్థానంలో ఉండి ఏనాడు కూడా ముస్లిం సాంప్రదాయబద్ధమైనటువంటి దుస్తులు ధరించకుండా, నమాజ్ ను ఆచరించకుండా, పవిత్ర ఖురాన్ పట్టణం సైతం తను చదవకుండా, మసీదులో గురువర్యులు ఎక్కడైతే ప్రార్థనలు జరుపుతారో, ఆ పవిత్ర స్థలంలో ముసల్లా పై నిలబడి, తన నియంతృత్వ ధోరణి కలిగినటువంటి విషయాలను హుకుం గా జారీ చేస్తుంటాడు, అని ముస్లిం సోదరులు ఆవేదనకు గురవుతున్నామని తెలియజేశారు. ఇతను ముస్లిం సంప్రదాయానికి విరుద్ధంగా చేసేటటువంటి పనులను ముస్లిం సోదరులు ఆవేదనతో బాధ తత్వ హృదయాలతో వాళ్ళల్లో వాళ్ళు చాలా సందర్భాల్లో చెప్పుకున్నటువంటి సందర్భం బయటకు చెబితే రాజకీయ నాయకులు చేత కేసులు పెట్టించి బెదిరించి వాళ్ల నోర్లు నొక్కేసినటువంటి సందర్భాలు అనేక సందర్భాల్లో బయటపడినటువంటి విషయాలని ముస్లిం సోదరులు రకరకాలుగా చెప్పుకున్నటున్నారని తెలియజేశారు, ముస్లిం సంప్రదాయానికి విరుద్ధంగా రాజకీయ పార్టీల వద్ద డబ్బులు వసూలు చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి, 2009లో ప్రజారాజ్యం పార్టీ నేత వద్ద నుండి ముస్లిం సామాజిక వర్గం మొత్తం మీ వెంట ఉన్నారని మీకు ఓట్లు వేస్తామని 2 లక్షల రూపాయలు వసూలు చేసి ,నందిగామ నియోజకవర్గం లోని ప్రతి ముస్లి నా మాట వింటాడని నేను చెప్పినట్టు చేస్తారని ఆ రాజకీయ నాయకుడు వద్ద డబ్బులు వసూలు చేశారని ప్రతి ఒక్కరు ఈ రోజు కూడా చెప్పుకుంటూ ఉన్నారని ముస్లింలు సోదరులు తెలియజేశారు. ఒక ముస్లిం సాంప్రదాయానికి సంబంధించినటువంటి వ్యక్తి ముతవల్లిగా కొనసాగాలంటే వంశపారంపరంగా ఇతను మతవల్లి,అయ్యాడా, లేదా మదర్స అనేటటువంటి,ముస్లిం గురుకుల పాఠశాలలో ఖురాన్ పతణాన్ని పూర్తి చేసి ఖురాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరింప చేసేటటువంటి ఆలీమ్ హాఫీజ్,అనేటటువంటి పదవులు పొంది గురువర్యులు మసీదుల్లో నమాజు చేసేటటువంటి ముసల్లా పై నిలబడి ఇతను ముత్తవల్లిగా కొనసాగుతున్నాడా, లేదా బలవంతంగా అమ్ముతావల్లి, అనే పోస్ట్ ని లాక్కున్నాడా అనేది రాబోయే రోజుల్లో నందిగామ నియోజకవర్గం లో ఉన్న ప్రతి ముస్లిం కూడా తెలుసుకునే సందర్భం తొందరలోనే ఉందని చెప్పేసి నందిగామలో ఉన్నటువంటి అనేకమంది ముస్లిం సోదరులు చెవులు కోరుకుంటున్నారు,, అలానే గడిచిన సార్వత్రిక ఎన్నికలలో ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశాలను అనుసారం , ప్రపంచం ముస్లిం సహెూదరులు అందరూ ఐదు పూట్ల నమాజ్ మసీదులో ఆచరించే సందర్భంలో, గురువర్యులు ప్రార్థన చేసేటటువంటి ముసల్ల పై నిలబడి ఆచరించే సాంప్రదాయాన్ని, తను ముస్లిం సంప్రదాయానికి విరుద్ధంగా, మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం గారి ఆదేశాలను ధిక్కరిస్తూ, రాజకీయ ఉపన్యాసం చేసినటువంటి ఈ ముతవల్లిని తక్షణమే తన పోస్టుని ఖాళీ చేయవలసిందిగా, ఒక రాజకీయ పార్టీకి సపోర్ట్ చేస్తూ, ప్రచారం చేశాడని, తను ఏరకంగా కూడా ముతవల్లి, పోస్ట్ కి అనర్హుడని, తన నియంతృత్వ ధోరణితో ముస్లిం సామాజిక వర్గానికి మాయన మచ్చగా నిలబడుతున్నాడని, నందిగామ ముస్లిం సోదరులకు చెడ్డ పేరు తీసుకొస్తున్నాడని, తన నియంతృత్వ ధోరణితో, ముతవల్లి అనే పదానికి, ఒక మాయని మచ్చగా మిగిలిపోతున్నాడని, తన నియంతృత్వ పోకడల నుండి, ముస్లిం సామాజిక వర్గ, మనోభావాలను, జుమ్మా మసీదు యొక్క పవిత్రతను, కాపాడాలని ముస్లిం సోదరులు అనేక సందర్భాలలో చెప్పుకుంటూ ఉన్నటువంటి సందర్భం, శుక్రవారం పూట ప్రత్యేక ప్రార్థనలు చేసుకోవడానికి జుమా మసీదుకు వచ్చే ముస్లిం సోదరులు అందరినీ, ప్రార్థన సమయం ముగిసిన తర్వాత, అనేక రకాలుగా తన ఇష్టానుసారమైనటువంటి ప్రసంగాలతో ఇబ్బంది పెడుతున్నాడని, తన నియంతృత్వ పోకడలను వాళ్లపై రుద్దుతున్నాడని, అనేకమంది ముస్లిం సోదరులు మనోవేదనకు గురవుతూ చెప్పుకుంటున్నారని, తెలిసినటువంటి అంశం, తనని తక్షణమే ముతవల్లి పోస్ట్ నుండి తొలగి పోవలసిందిగా, లేదా, సాంప్రదాయబద్ధమైనటువంటి రీతిలో, రాజకీయాలకు అతీతంగా, తనని ముతవల్లి పోస్ట్ నుండి,తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని నందిగామ లోని అనేక ప్రాంతాల్లో ఉన్నటువంటి ముస్లిం సోదరులు చెప్పుకుంటున్నటువంటి అంశం, తొందరలోనే ముత్తవల్లి పోస్ట్ నుండి పారదోలాలని అల్లాని ప్రార్థిస్తామని నందిగామలో ఉన్నటువంటి ఐదు మసీదులో ఉన్న ముస్లిం సోదరులు చెప్పుకుంటున్నారు అని ముస్లిం సోదరులు తెలియజేశారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



## న్యాజ్ వేడుక లో పాల్గొన్న పెద్దగోల్కొండ బి.ఆర్.ఎస్ నాయకులు



శంషాబాద్ **(గౌతమ్ న్యూస్ ):** శంషాబాద్ మండల పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన పలువురు బి.ఆర్.ఎస్ నాయకులు ఆదివారం నాడు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఏర్పాటు చేసిన న్యాజ్ వేడుకకు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఆర్. గణేష్ గుప్తా,మండల పార్టీ అధ్యక్షుడు కే.చంద్రారెడ్డి,నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,జడ్పిటిసి తన్వరాజ్ ముదిరాజ్,చిన్నగోల్కొండ పిఎసిఎస్ చైర్మన్ బొమ్మ దౌణకర్ గౌడ్,మండల బి.ఆర్.ఎస్ ఉపాధ్యక్షుడు అనేగోవేని శ్రీకాంత్ గౌడ్,మాంచెర్ల మోహన్ రావు,కొడగంటి ప్రశాంత్ రెడ్డి,నాయకులు వేపచెట్టు యాదగిరి,చంద్రం గుట్ట శ్రీనివాస్,కే.శ్రీకాంత్,పాల్వాయి సంతోష్,ఎం.మధు ముదిరాజ్,హేమయ్యా,రాజేందర్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట రుణమాఫీ ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మెట్పల్లి **(గౌతమ్ న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేసినందున నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రైతులు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారని అన్నారు. అనంతరం వారు ఆనందోత్సహాలతో కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పక్షపాతిగా ఉంటూ ఏక మొత్తంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం దేశంలో ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా ఇక్కడ అమలు చేయడం చాలా ఆనందంగా ఉందని, రుణ మాఫీ సందర్భంగా రైతుల తరపున కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ కి ముఖ్యమంత్రి కి ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి జలపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, ఆకుల లింగారెడ్డి, జెట్టి లక్ష్మణ్, సోమిరెడ్డి శివ, నరేష్, ప్రసాద్, రాజ శేఖర్, షేక్ మహ్మద్, ముఖిమ్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిర్వహించిన న్యజ్ దావత్ లో పాల్గొన్న జుర్కి రమేష్ పటేల్



శంషాబాద్ **(గౌతమ్ న్యూస్ ):** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కొత్తూరు వద్ద జహంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ న్యాజ్ విందు ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తన నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ప్రార్థించినట్లు ఆ భగవంతున్ని కోరుకున్నారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిర్వహించిన నాజ్ దావత్ లో పాల్గొన్న పార్టీ నాయకులు నీరాటి రాజు .కే నరసింహ. జుర్కి రమేష్ పటేల్.పి సుధాకర్.కె మహేష్.సుదాకర్ పాల్గొన్నారు

## మైనార్టీ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ప్రముఖ సంఘ సేవకులు

### కుల మతాలకు భేదం లేకుండా ప్రతి ఒక్కరికి ఆర్థిక సాయం చేస్తున్న ఒకే ఒక్కడు శివంపేట్ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తాలి



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** శివంపేట్ మండల్ దొంతి గ్రామంలో సాజిదా కూతురు సమీరా వివాహానికి ప్రముఖ సంఘ సేవకుడు శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 10000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శివంపేట్ మండల్ టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పిట్ల సత్యనారాయణ గ్రామ కమిటీ అధ్యక్షుడు చాకలి సత్యనారాయణ శ్రీకాంత్ రెడ్డి కుమ్మరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## శంషాబాద్ లో చిరుత భయాందోళనలో గ్రామస్తులు







శంషాబాద్**(గౌతమ్ న్యూస్ ):** శంషాబాద్ లో చిరుత కలకలం. భయాందోళనలో వ్యవసాయదారులు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఘాంస్సీమియాగుడా గ్రామ శివారులో చిరుత అనవాలు .కుక్కలపై దాడిచేసిన చిరుత అనవారు. పొలంలో చిరుత సంచరించినట్లు పోలంలో అనవాలు గుర్తించిన రైతులు అటవిశాఖ అదికారులకు ఫోన్ చేసిన స్పందించడంలేదని రైతుల ఆరోపణ .సిసి కెమెరాల్లో కనిపించిన ఎదో ఒక జంతువు సిసి కెమెరాల్లో కనిపించిన జంతువు చిరుతనా? లేదంటే ఇంకా ఎద్దైన జంతువా తేల్చాలని కోరుతున్న రైతులు.గ్రామంలో వ్యవసాయం పై అదారపడి ఉన్న రైతులు పోలం వద్దకు వెళ్లాలంటే ప్రాణలు అరచేతులో పెట్టుకుని వెళుతున్నారు.గత నెల రోజుల క్రితం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో సంచరించిన చిరుతను బందించిన అదికారుల సంఘటన మరువక ముందే మళ్ళీ చిరుత అనవాలు గుర్తించడం భయాందోళన కలిగిస్తుంది

# పంట రుణమాఫీ ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు!!

### ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో **(గౌతమ్ న్యూస్ ):** వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం అనపర్తి జిల్లా కేంద్రంలోని భాజీ చౌరస్తాలో రెండు లక్షల రూపాయల పంట రుణం మాఫీ ప్రకటన చేసిన ముఖ్యమంత్రికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు, రైతులు పంట తీసుకున్న రెండు లక్షల రుణమాఫీ చేయడానికి క్యాబినెట్ మీటింగ్ లో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన ముఖ్యమంత్రి, మంత్రి మండలి సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ రాజీవ్ చౌక్ దగ్గర రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. పాల్గొన్నారు సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చిత్తశుద్ధితో అసెంబ్లీ ఎన్నికల



మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి పంటల పైన తీసుకున్న రెండు లక్షల వరకు రుణమాఫీ ని మాఫీ చేయాలని క్యాబినెట్ మీటింగ్ లో ముఖ్యమంత్రి గారు, మంత్రి మండలి సభ్యులు అందరూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. కావున రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు, గత కాంగ్రెస్ హయాంలో ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు, గత భారాస ప్రభుత్వం మాదిరిగా కాకుండా విడతలవారీగా కాకుండా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేస్తా అని అనడం కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పతనం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మర్ మియా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, రాగి వేణు, చీర్ల జనార్ధన్ ,చెన్న రాములు, కోల వెంకటేష్, కౌన్సిలర్ పద్మ పరశురాం, అక్తర్,అనీష్ ,మెంటంపల్లి రాములు, దివాకర్,రోహిత్, జానకి రాములు,బాబా, వెంకటేశ్వర్ రెడ్డి, దాశరాజులభాస్కర్,అబ్దుల్లా,ఎల్లయ్య,ఆనందరావు,కుమ్మరి గోవింద్, విష్ణువర్ధన్ రెడ్డి, మసికొండ,సిరివాటి సురేష్, సహదేవుడు, పాతపల్లి చంద్రశేఖర్ ,గడ్డం వినోద్, నరసింహ,దిలీప్, రాంబాబు, నాగవరం వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, చంద్రశేఖర్ , లలిత,విజయ్, శివ, నవీన్ ,కుమార్,చరణ్,రవి, సందీప్,మహేష్, పురుషోత్తం, కార్తీక్, మౌలాలి, రామ్ చరణ్,విజయ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ మర్రి దశ ఉద్యమ నాయకుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండ్ల దేవన్న నాయుడు రెండు లక్షల రుణమాఫీ పట్ల ముఖ్యమంత్రి కి అభినందనలు తెలిపారు, ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసి తీరుతారని అందులో ఎలాంటి అనుమానం లేదని ఆయన అన్నారు,

# కొత్తగూడెం పట్టణంలో ఘనంగా "అంతర్జాతీయ ఒలంపిక్ డే రన్"

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : బద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్వర్యం లో అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భముగా 20 వ తేదీ దమ్మపేట లో మొదలు ఐనా ఒలింపిక్ డే రన్ 21 వ తేదీ భద్రచలం 22 వ తేదీ ఇల్లందు మీదిగా 23 వ తేదీ ఉదయం 7 గంటల కొత్తగుడెం ,ప్రకాశం స్టేడియం వద్ద క్రిడాకారులు ఒలింపిక్ క్రీడా జ్యోతి ని కొత్తగుడెం శాసన సభ్యులు కునమనేని సాంబశివ రావు మరియు జిల్లా క్రీడల అధికారి కె.సంజీవ రావు కు అందచేయగా జోరున వర్షం పడుతున్న కూడా లెక్కచేయకుండా ఎమ్మెల్య క్రిడాకారులు తో కలసి ఒలింపిక్ క్రీడా జ్యోతి పట్టుకుని ఉస్తాహంగా రన్ చెసారు .తొలుత ఎమ్మెల్య ఇటీవల మృతి చెందిన జిల్లా ఒలింపిక్ సెక్రటరి బి .హరనాథ్ రెడ్డి కి నివాళ్లు అర్పించారు .ఈ సందర్భముగా అయన మాట్లడుతూ ఒలింపిక్ క్రీడలు అనేవి ప్రపంచం లో గొప్ప క్రీడలని ,ఒకప్పుడు వరల్డ్ వార్ ల ద్వరా దేశాలు తమ ఆధిపత్య ని నిరూపించుకొనవని ,తరువాత కాలం లో ఒలింపిక్స్ క్రీడల లో అత్యధిక పతకాలు సాధించి ప్రపంచ దేశాల తమ ఆధిపత్య ని చాటుతున్నాయని ,అందుకని జులై నెల లో ప్యారిస్ లో జరుగు ఒలింపిక్స్ మన దేశం ఎక్కువ పతకాలు గెలవాలిని ఆకాక్షించారు .ఈ సందర్భముగా బద్రాద్రి కొత్తగుడెం జిల్లా క్రీడల అధికారి కె.సంజీవ రావు మాట్లడుతూ జిల్లా లో క్రీడాకారులకు ప్రభుత్వము మరియు ప్రైవేట్ సంస్థలు భాగస్వమ్యం తో క్రీడాప్రాంగణాలు మరిన్ని మెరుగుపరుచుకోవాలని అన్నారు .ఈ సందర్భముగా ప్రముఖ వ్యాపారవేత్త మరియు జిల్లా వాలీ బాల్ చైర్మన్ నాగేందర్ త్రివేది మాట్లడుతూ ఒలింపిక్ డే రన్ లొ యూత్ పాల్గునటము ద్వరా వారికి క్రీడల పట్ల అవగహన వచ్చి రానున్నా ఒలింపిక్స్ లొ మన దేశానికి పతకాలు సాదిస్తారని అన్నారు .ఈ కార్యక్రము లొ బద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ మాట్లడుతూ 20 వ తేదీన నుండి 23 వ తేదీ వరకు బద్రాద్రి జిల్లా లో మొత్తం 5 నియోజక వర్గాల లొ షుమారు 200 కిలోమీటర్లు ఒలింపిక్ క్రీడా జ్యోతి ప్రయాణించింది అని అంతటా క్రిడాకారులు ,క్రీడాబిమానులు ఉస్తాహంగా పాల్గున్నరని తెలిపారు .ఈ కార్యక్రము లో జిల్లా కరాటే అసోసియేషన్ సెక్రటరి ఈ .శ్రీదర్ , ఇండియన్ స్టైల్ రెస్లింగ్ అసోసియేషన్ జిల్లా సెక్రటరి బరిగెల భూపేష్ ,జిల్లా యోగ సెక్రటరి గుమలాపురం సత్యనారయణ , జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కొసాధికారి రసపల్లి రాజెందర ప్రసాద ,జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రెశిడెంట్ గొట్టపు రాధాకృష్ణ ,జిల్లా ఉషూ అర్గనైజింగ్ సెక్రటరి రాచర్ల రఘు ,తెలంగాణా కె టి పి స్ స్పోర్ట్స్ మేనేజర్ ఉదయ్ ,జిల్లా అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ పి .డి స్వాతి ,పి ఈ టి ల అక్బరు ,ఇందు పాల్గున్నరు.

# కామినేటెడ్ పోస్టుల కోసం నాయకుల ఎదురుచూపు!!

### అభివృద్ధిపై దృష్టి పెట్టిన ప్రభుత్వం!!

### మా సంగతి ఏమవుతుందని నాయకుల ప్రశ్న!!

నాగర్ కర్నూల్, వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో ఒకపక్క అసెంబ్లీ ఎన్నికల తో పాటు పార్లమెంటు ఎన్నికలు కూడా ముగిసిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో ఆశాహాపులు నామినేటెడ్ కార్పొరేషన్ ప్రజల కోసం





ఎదురుచూస్తున్నారు, కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఇతర పార్టీలలో చేరకుండా దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికలు ఆ పార్టీ నాయకులను ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా గెలిపించడం లో కీలకపాత్ర పోషించారు, గతంలో ఎన్నడు లేని విధంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 9 సంవత్సరాల పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో నామినేటెడ్ కార్పొరేషన్ పదవులు మొక్కుబడిగా ఇవ్వడం చేతులు దులుపుకొని ఎంతోమంది పార్టీని నమ్ముకుని పనిచేసిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు పదవులు రాక ఇటీవల కాంగ్రెస్ పార్టీలో వలసల బాట పట్టారు, వీరితోపాటు బిజెపి పార్టీకి చెందిన నాయకులు కూడా కాంగ్రెస్ లో తీర్థం పుచ్చుకున్నారు, ఇతర పార్టీలనుంచి వలస వచ్చిన నాయకులకు కార్యకర్తలను గుర్తించే ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే మంచిది కాదని ఈ విషయం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాహాటంగా మంత్రులను ఎమ్మెల్యేలను హెచ్చరించారు, అయినా చేరికల పరంపరం కొనసాగింది, ఇతర పార్టీల నాయకుల సంగతి ఏ విధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని గత టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక కేసులలో జైళ్ల లో అప్పుల పాలై అవమానానికి గురైన కూడా కాంగ్రెస్ లో నే కొనసాగడం జరిగిందని కాబట్టి ఎన్నికలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం రాష్ట్రంలోని నామినేటెడ్ కార్పొరేషన్ పదవులు వెంటనే కేటాయించాలని పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరుతున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల తర్వాత పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒకరిని గుర్తిస్తామని పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు, కానీ ఎన్నికలు పూర్తయినప్పటికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సెకండ్ కేడర్ నాయకులకు గుర్తింపు ఇచ్చే కార్యక్రమం పక్కనపెట్టింది, కేవలం సంక్షేమం అభివృద్ధి పై దృష్టి కేంద్రీకరించి రైతు భరోసా, 2 లక్షల రూపాయల రుణమాఫీతో పాటు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం



నిధులు సమర్పించుకోవడం ఒంటి అనేక పనులలో బిజీబిజీగా గడుపుతున్నారు, ఇప్పటికే సమయం 7 నెలల కవస్తున్నప్పటికీ పదవులు రాకపోవడంతో అనేకమంది నిరుత్సాహం కు గురవుతున్నారు, రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలు కోపరేటివ్ సింగల్ విండో సొసైటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే ప్రతి జిల్లాలో నామినేటెడ్ పోస్టులు కార్పొరేషన్ పదవులు భర్తీ చేయాలని పలువురు కోరుతున్నారు, ప్రభుత్వ ఏ విధమైన నిర్ణయం తీసుకుంటుందో కొన్ని రోజులు వేచి చూడాలి,

# పంట రుణమాఫీ పై హర్షం. వ్యక్తం చేసిన పిఏసిఎస్ అధ్యక్షుడు

### పాక్స్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి.





బయ్యారం**(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలను ఇవ్వడం జరిగిందని వాటిలో భాగంగా రైతులకు పంట రుణమాఫీని రాష్ట్ర క్యాబినెట్ ఈ నెల 21న సానుకూలంగా నిర్ణయం తీసుకోవడం పట్ల బయ్యారం మండల రైతు సహకార సంఘం చైర్మన్ మూల మధుకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బయ్యారం మండల కేంద్రంలోని ఆదివారం విలేకరుల సమావేశంలో పాల్గొన్న సొసైటి అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో 41 లక్షల రైతుల పంట రుణమాఫీకి 32 వేల కోట్ల రూపాయలు నిధులు ఖర్చవుతుందని ఆగస్టు 15 లోపు రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి వదిలిపెట్టకుండా అమలు చేస్తుందని, పేదలకు ఇందిరమ్మ రాజ్యం తెచ్చేందుకు కృషి జరుగుతున్నట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు,ఆసరా పెన్షన్లు,మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2500 ఇచ్చేందుకు కసరత్తు జరుగుతుందని తెలిపారు.రైతు రుణ మాఫీ క్యాబినేట్ ఆమోదం పట్ల కాంగ్రెస్ ఏఐసిసి ,పిసిసి నాయకులకు ,సిఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.బయ్యారం సొసైటీ లో రెండు లక్షల రుణం పొందిన వారు 2840 మంది రైతులకు సుమారుగా 8 కోట్ల పంట రుణాలు మాఫి కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూక్యా ప్రవీణ్ నాయక్, గట్ల గణేష్ వేల్పుల శీను,చెరుకుపల్లి నరసయ్య,, వెంకటపతి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,ఏనుగుల రాకేష్, రాస మల్ల నాగేశ్వరరావు, పోతుగంటి సుమన్, పగడాల శ్రీనివాస్ , వీరబోయిన సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి లోయ ప్రతిఘటనోద్యమ నేత కామ్రేడ్ ఎల్లన్న ఘన నివాళులు



బయ్యారం(గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ జిల్లా బయ్యారం:...భూమికోసం, ముక్తి కోసం, సాగిన గోదావరిలోయ ప్రతిఘటనోద్యమ బాటసారి కామ్రేడ్ ఎల్లన్న అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మైదాన మండల కమిటీ కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు రామగిరి బిక్షం లు అన్నారు. స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ ఎల్లన్న 28వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ. కామ్రేడ్ ఎల్లన్న తన జీవితం కాలం పీడిత తాడిత ప్రజల కోసం పనిచేశాడని,ముఖ్యంగా ఆదివాసీ పేద ప్రజల కోసం పనిచేశాడని, పేదలకు లక్షలాది ఎకరాల భూమి పంచడంలో క్రియాశీలకమైన పాత్ర పోషించాడని, సైదాంతిక విషయాలపరంగా నిక్కచ్చిగా నిటారుగా నిలబడి ప్రతిఘటన పోరాటంకు అండగా నిలబడ్డాడని, చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన ఉద్యమ పోరాటంలో సాయిధంగా అగ్రబాగానే ఉండి నిలబడిన వ్యక్తి ఎల్లన్నని వారు కొనియాడారు. ఎల్లన్న అమరుడై 28 సంవత్సరాలు పూర్తి కావస్తున్న అతని ఆశయాలు ఎర్రజెండా వెలుగులో ఇంకా మన ముందు ఉన్నాయని, ప్రతిఘటన ఉద్యమ పోరాటంలో సాయిధంగా ముందు వరుసలో ఎల్లన్న ఉన్నాడని, ఆయన స్ఫూర్తితో ఎంతోమంది విప్లవోద్యమంలో కార్యకర్తలుగా ,నాయకులుగా కొనసాగుతున్నారని వారు అన్నారు.ఆయన ఆశయాలు ముందుకు తీసుకపోవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు తుడు వీరభద్రం, పార్టీ సీనియర్ నాయకులు బిరెడ్డి సంగన్న, జరిపోతుల బుచ్చయ్య, కొదుమూరి నాగేశ్వరరావు, కూనూరి యుగేందర్, రెడ్డి మల్ల విశ్వనాథం, నేతకాని రాకేష్, ఊకె శేషు, నిడికొండ మహేష్,ఏనుగుల మురళీ తదితరులు పాల్గొన్నారు.

## పూరి సురేష్ ను సన్మానించిన కేంద్రమంత్రి!!

### అలుపెరుగని సేవా కార్యక్రమాలు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్ ): వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టిని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సన్మానించారు, హైదరాబాదులోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన నివాసంలో సేవా కార్యక్రమాలలో స్వార్థం లేకుండా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ఇటీవల తమిళనాడు ఆసియా కల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో డాక్టరేట్ పట్టా పొందిన పూరి సురేష్ శెట్టి ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయం సేవక్ కార్యకర్తగా సంఘ సేవ కార్యక్రమాల్లో విశిష్ట సేవలందించి ఈ జిల్లా ప్రజలే కాక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలుగు రాష్ట్ర ప్రజలు ఆయన సేవా కార్యక్రమాలను గుర్తించి ఇటీవల అనేకమంది ఆయనను సన్మానించారు, ఆర్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల్లో ప్రథమ వర్ష పూర్తి చేసుకున్న పూరి సురేష్ అప్పటినుంచి సేవా కార్యక్రమాల్లో అలుపెరుగని సేవా కార్యక్రమాలకు చేపట్టడంలో ఆయన కృషి అభినందనీయమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభినందించారు, సేవలు కరోనా టైంలో హై ఆనందయ్య మందు డిపార్ట్మెంట్ మరియు పత్రికా మిత్రులకు అదే విధంగా నిత్యవసర సరుకులు వారి సమస్త ద్వారా చేసిన సేవలకు గుర్తించి తమిళనాడు ఆసియా కల్చరల్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ఇచ్చిన సందర్భంగా వారికి కేంద్రమంత్రి సన్మానించడం జరిగినది, అంతేకాక దాదాపు 1000 మంది విద్యార్థులకు 10వ తరగతి పరీక్షకు సంబంధించి స్టడీ మెటీరియల్ ముగ్గుల పోటీలు ఉచితంగా నిర్వహించడం నిర్వహించారు, అంతేకాక పేట కుటుంబాలకు చెందిన మహిళలు వివాహ సమయంలో మంగళ సూత్రాలతో పాటు మెట్టెలు తలంబ్రాలు వస్త్రాలు ఇవ్వడం ఇవ్వడం జరిగిందని , పెద్ద విద్యార్థులకు ఫీజు డబ్బులు కూడా చెల్లించడం జరిగిందని వీటితో పటాన్ యొక్క సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పూరి సురేష్ ను అభినందిస్తున్నానని అన్నారు, మును ముందు ఇంకా సేవా కార్యక్రమాలు చేసి అందరి అదరా భిమానులు పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా సెంట్రల్ సిటీ ఉపాధ్యక్షురాలు శ్రీ వాసవి సేవా సమితి జాతీయ సభ్యురాలు అనురాధ గోవిందు గుప్తా మహిళా మోర్చా సభ్యులు పాల్గొన్నారు

## ఆపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మెట్పలి(గౌతమ్ న్యూస్ ): వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకే చోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగులు స్థిరపడగా, మరి కొంతమంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగు తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఉన్నత పాఠశాల 1990-91 లోని పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కరీంనగర్ లోని ఆహా రెస్టారెంట్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి, ఆత్మీయ పలకరింపు, ఆ లింగన్న నడమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు... 33 సంవత్సరాలు తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. చాలా రోజుల తర్వాత కలుసుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కరోన,ఇతర కారణాలతో మృతి చెందిన తోటి స్నేహితులను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా వారికి నివాళులర్పించారు. ఇక నుంచి టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడం తోపాటు ఈ మధుర జ్ఞాపకాలు తమ తమ సెల్ ఫోన్లో బంధించుకున్నారు. ఆనంతరం అందరూ స్నేహితులు 33 సంవత్సరాలు గడిచిన సందర్భంగా తోటి స్నేహితులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆబీద్ రషీద్, సాన వినోద్, నరేష్, శరత్, రాజశేఖర్, రామ్మోహన్, మల్లేశం, హరీష్, వసీ, కాశీనాథం,నాదీమ్, గాజుల మహేష్, వేణుగోపాల్, సత్యం, సాజీద్, గంప శ్రీనివాస్, గంగాధర్, గోపాల్, వెంకన్న, సత్యనారాయణ, శ్రీధర్, శ్రీనాథ్, సంతోష్, కళాధర్, సట్ల శ్రీనివాస్, గోలి శ్రీనివాస్, వేణుగోపాల్, శ్రీధర్, నరహరి, మోసిన్, రాజ రఘునందన చారి, సతీష్, కళాధర్, బద్రి నరేష్, హరీష్, సతీష్, రంగారావు, మల్లేశం, కాశీనాథ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో (7 బైక్స్) సీజ్






మెట్పల్లి(గౌతమ్ న్యూస్ ): జగిత్యాల ఎస్ పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్, సార్ ఆదేశాల మేరకు అదివారం రోజునా ఓల్డ్ బస్టాండ్ వద్ద స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించనైనది, 7 డ్రంక్ అండ్ డ్రైవ్ కేస్ బుక్ చేసి వారి వాహనాలు (7 బైక్స్) సీజ్ చేయనైనది..అని

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

### పాడి పంటలు సమృద్ధిగా పండాలి

### రైతన్నలకు ఈ ఏడాది మేలు చేకూరాలి

### ముత్యాలమ్మ దీవెనలు ప్రజలపై ఉండాలి

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి



మరిపెడ(గౌతమ్ న్యూస్ ): ముత్యాలమ్మ దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, కాలం సమయానికి వచ్చి జలాశాలల్లోకి నీరు



చేరాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని మూలమర్రి తండాలో జరిగిన ఇరిగేషన్ డీఈ భూక్య రాములు ఆధ్వర్యంలో జరిగిన ముత్యాలమ్మ పండుగకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత తండాలో శోభాయాత్రగా కోలాటాలు, సంప్రదాయ నృత్యాలతో ఆయనకు తండా వాసులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయం వద్దకు చేరుకున్న ఆయన ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులకు పంటలో అధిక దిగుబడులు వచ్చి మేలు చేకూరాలని ఆకాంక్షించారు. గ్రామ దేవత ముత్యాలమ్మ చల్లని చూపులు ప్రజలపై ఉంచాలని, రానున్న కాలంలో అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నిండాలని కోరారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసి తేజావత్ అఖిల్ ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నాయకులతో కలిసి ప్రారంభించారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మరిపెడ మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, నాయకులు తేజావత్ నెహ్రు, తేజావత్ భరత్, భూక్య వెంకన్న, ఇరిగేషన్ ఎస్ఈ కే. వెంకటేశ్వర్ రావు, డిప్యూటీ ఎస్ఈ డి. భద్రు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. యంధాన్ కుమార్, డీఈఈలు జే. ఖాసీం, డిప్యూటీ డీఈఈ జీ. రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

### తానంచర్లలో నాయకుల ఘన స్వాగతం..

మూలమర్రి తండాలోని ముత్యాలమ్మ పండుగకు ముఖ్యఅతిథిగా హాజరైన పొంగులేటి ప్రసాద్ రెడ్డిని తానంచర్ల నాయకులు పాశం నరేష్ రెడ్డి, నల్లు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ గుగులోత్ రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. తొలుత ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సత్కారించారు. అనంతరం సుమారు 300మంది బైక్ ర్యాలీగా తానంచర్ల నుంచి మూలమర్రి తండా వరకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండి సోమయ్య, రాచకొండ అంజి, ఈర్ల రవి, రహీం పఠాన్, సీత భద్రయ్య, ఎర్ర భిక్షం, కొమ్ము అశోక్, పాలేపాక యల్లయ్య, కావటి కొమురయ్య, బోడపట్ల నరేష్, మద్దెల గణేష్, మద్దెల నరేష్, పోస్టు నరేష్, చిట్టిమల్ల రమేష్, యువకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైల్వే జీఎం అవార్డు గ్రహీత ప్రకాష్ కు సన్మానం..

మహబూబాబాద్(గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, కొత్తూరు(జి) శివారు తాట్యాతండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రైల్వే గేట్ నంబర్ 84 లో విధులు నిర్వర్తిస్తున్న ఆంగోత్ ప్రకాష్ ను సామాజిక కార్యకర్త, బ్రైట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ బోడ వినోద్ కుమార్ శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఇటీవల మే-16 న రాత్రి కురిసిన భారీ వర్షానికి రైల్వే ట్రాక్ పైనున్న కంకర కొట్టుకుపోయి, భారీ వరద నీరు ట్రాక్ పై చేరింది. అదే సమయంలో డౌన్ లైన్ లో





గోదావరి ఎక్స్ ప్రెస్, అప్ లైన్ లో గూడ్స్ ట్రైన్ రావడం గమనించిన గేట్ మెన్ ప్రకాష్ అప్రమత్తమై సిగ్నల్స్ ఫుట్ ప్యాక్ చేసి రెండు రైలు బండ్లను ఆపడం జరిగింది. అలా చేయడంతో భారీ ఆస్తి, ప్రాణ నష్టం నుంచి ముంపు తప్పింది. ఈ విషయం తెలుసుకున్న పై అధికారులు గేట్ మెన్ ను అభినందించారు. సికింద్రాబాద్ డివిజన్ తరుపున మ్యాన్ అఫ్ ది మంత్ అవార్డును రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ చేతుల మీదుగా రైల్వే నిలయంలో ఈ నెల జూన్ 18 న అందుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ వినోద్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో, ధైర్యంతో చేసిన ఈ సాహసం మరెందరికో ఆదర్శంమని, భవిషత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో లూనావత్ వీరేష్, బోడ రాజేశ్వర్, తేజావత్ అభిలాష్, కిరణ్, బన్ను, వినీష్, దినేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల చల్లని చూపులతో పంటలు పండాలి...

### ముత్యాలమ్మ పండుగా వార్షికోత్సవం...

### ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

మరిపెడ, (గౌతమ్ న్యూస్ ): ముత్యాలమ్మ తల్లి చల్లని చూపులతో వానలు సకాలంలో కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతన్నల ఇంట పంట సిరులు కురియాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ ఆకాంక్షించారు. ఆదివారం ఆయన





మరిపెడ మండలంలోని మూలమర్రి తండాలో ఇరిగేషన్ డీఈ భూక్య రాములు, తండా వాసుల ఆధ్వర్యంలో జరిగిన ముత్యలమ్మ పండుగకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు గిరిజనులు సంప్రదాయ నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయానికి చేరకుని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడే ఉన్న తండా వాసులతో కాసేపు మాట్లాడారు. స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకున్నారు. వాగుపై ఉన్న చెక్ డ్యాంల గురించి ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ దీవెనలతో కాలం సమృద్ధిగా కావాలని, పంట దిగుబడులు పెరిగి రైతన్నలకు శుభం కలుగాలన్నారు. ఈ సందర్భంగా తండాకు చెందిన మహిళల సంప్రదాయ బద్దంగా బోనాలు ఎత్తుకుని ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయం చుట్టు మూడు ప్రదక్షణలు చేసి తల్లికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తేజావత్ నెహ్రు, తేజావత్ భరత్ కుమార్, కందిబండ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కో వ్యక్తికి వందల్లో సిమ్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు..!



సైబర్ నేరాల నియంత్రణకు పోలీసులు కృత్రిమ మేధను వాడుతున్నారు. దీని ద్వారా అనుమానిత సిమ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలను గుర్తించి బ్లాక్ చేయించి.. సైబర్ నేరగాళ్ల ఆగడాలను అడ్డుకోవాలనేది వారి ఆలోచన. టెలికాం, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లతో ఇటీవల నిర్వహించిన సమావేశంలో దీనిపై చర్చ జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం అండతో నేరాలకు పాల్పడుతున్నవారికి అదే ఆయుధంతో చెక్ పెట్టనున్నారు.

### ప్రత్యేక ముఠాలు ఏర్పాటు

సైబర్ నేరాలు ఇటీవలి కాలంలో అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతున్నాయి. ఇవి సామాన్యులనే కాదు పోలీసులనూ ఇబ్బంది పెడుతున్నాయి. ఈ మోసాల బారిన పడకుండా ప్రజలను ఎన్ని రకాలుగా చైతన్యపరుస్తున్నా.. నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో దోపిడీకి పాల్పడుతూనే ఉన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉండి మరీ.. ఇక్కడి వారి ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. ఫోన్ కాల్‌తో బురిడీ కొట్టించి.. ఖాతాలో ఉన్న సొత్తు అంతా ఊడ్చేస్తున్నారు. తప్పుడు చిరునామాలతో సిమ్‌కార్డులు తీసుకొని, బోగస్ ఖాతాల్లోకి డబ్బు మళ్లించి.. కొల్లగొడుతున్నారు. ఒక్కో నేరగాడు వందల సంఖ్యలో సిమ్‌కార్డులు సమకూర్చుకుంటున్నాడు. సిమ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలు సమకూర్చేందుకు ప్రత్యేకంగా ముఠాలే ఉన్నాయి. నిరక్షరాస్యులు, నిరుద్యోగులను నమ్మించి.. బ్యాంకు ఖాతా వాడుకునేందుకు అనుమతి ఇస్తే మంచి కమీషన్ ఇస్తామని ఆశపెడుతున్నారు. బాధితుల నుంచి కొల్లగొట్టిన డబ్బును ఈ ఖాతాల్లోకి, వాటిలో నుంచి వేరే ఖాతాలోకి మార్చి.. డ్రా చేసుకుంటున్నారు.

### కష్టమ్మీద ఆచూకీ కనిపెట్టినా..

నేరగాళ్ల ఆచూకీని పోలీసులు అతికష్టమ్మీద కనిపెట్టినా ఇతర రాష్ట్రాలకు వెళ్లి.. వారిని పట్టుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో నేరగాళ్లు వాడుతున్న సిమ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలను గుర్తించి.. వాటిని రద్దు చేయించగలిగితే వారిని కట్టడి చేయచ్చని అధికారులు భావిస్తున్నారు. సిమ్‌కార్డు లేకపోతే మోసం చేసేందుకు కాల్ చేయలేరు. బ్యాంకు ఖాతా లేకపోతే మళ్లించిన డబ్బు దోచుకోలేరు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా నేరగాళ్ల సిమ్‌కార్డులను అధికారులు గుర్తిస్తున్నారు. ఇప్పటివరకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు 28,610 సిమ్‌కార్డులను బ్లాక్ చేయించగలిగారు. వాటిని వాడిన ఫోన్ల ఐఎంఈఐ నంబర్‌ను గుర్తించి, వాటిని కూడా బ్లాక్ చేయిస్తున్నారు. దాదాపు 2 వేల బ్యాంకు ఖాతాలనూ రద్దు చేయించారు. తమకు వస్తున్న ఫిర్యాదుల ఆధారంగానే ఇవన్నీ చేయించారు.

### ప్రక్షాళన షురూ..

సిమ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలను ముందుగానే గుర్తించేందుకు కృత్రిమ మేధను వినియోగించుకోవాలని భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ)కు పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తుంటాయి. బాధితులకు వచ్చిన ఫోన్ కాల్స్, డబ్బు మళ్లించిన బ్యాంకు ఖాతాల వివరాలన్నీ ఇక్కడ నమోదవుతుంటాయి. ఈ సమాచారంతోపాటు బ్యాంకింగ్ డేటా ఆధారంగా అనుమానాస్పద ఖాతాలను గుర్తించాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకోసం కృత్రిమమేధ సాయం తీసుకోనున్నారు. చాలాకాలంగా పనిచేయని బ్యాంకు ఖాతాలోకి ఒకేసారి ఎక్కువ మొత్తంలో డబ్బు జమ అయినా, ఒక ఖాతాలోకి దేశవ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాల నుంచి డబ్బు జమ అవుతున్నా అటువంటి వాటిని గుర్తించి, ఆయా బ్యాంకులను అప్రమత్తం చేయనున్నారు. అలాగే సిమ్‌కార్డుల విషయంలో సర్వీస్ ప్రొవైడర్లను ఇప్పటికే అప్రమత్తం చేశారు.

## ఫామ్ కోసం కసరత్తులు నెట్స్‌లో చెమటోడుస్తున్న కోహ్లీ, రోహిత్



జట్టులో స్టార్ ప్లేయర్స్.. అందరి కంటే సీనియర్ ప్లేయర్స్.. ప్రత్యర్థులను బెంబేలిత్తించగల డేంజర్ ప్లేయర్స్.. క్రీజ్ లో కుదురుకుంటే అలవోకగా సెంచరీలు బాదేయగల ప్లేయర్స్.. ఇదంతా టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ గురించి చెబుతున్న మాటలివి. 15 ఏళ్లుగా భారత జట్టుకు ఎన్నో చిరస్మరణీయ, చారిత్రాత్మక విజయాలను అందించిన ఈ ద్వయం బ్యాట్ ప్రస్తుతం మూగబోయింది. ప్రతిష్టాత్మకమైన టీ20 వరల్డ్ కప్ లో ఘోరంగా విఫలమవుతున్నారు. దీంతో వీరి ఫామ్ ఆందోళన కలిగిస్తుంది. ప్రత్యర్థి ఎవరైనా.. వేదిక ఏదైనా.. బౌలర్ ఎవరైనా రోహిత్, కోహ్లీ ఆధిపత్యం చూపించగలరు. ఇదంతా ఒకప్పటి మాట. ప్రస్తుతం టీ20 వరల్డ్ కప్ 2024 లో భాగంగా ఈ ద్వయం చిన్న జట్లపై పరుగులు చేయలేక తంటాలు పడుతున్నారు. ఇప్పటివరకు ఒక లెక్క.. ఇప్పుడు ఒక లెక్క. లీగ్ మ్యాచ్ లు ఎలా ఆడినా భారత్ వరుస సాధించడంతో వీరి వైఫల్యాన్ని ఎవరూ పట్టించుకోలేదు. అయితే సూపర్ 8 లో వీరు ఫామ్ లోకి రాకపోతే జట్టు విజయంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ తో శనివారం (జూన్ 22) సూపర్ 8 లో భాగంగా రెండో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ లో గెలిస్తే భారత్ దాదాపు సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో తమ ఫామ్ ను రాబట్టుకునేందుకు కోహ్లీ, రోహిత్ నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. గంటలకొద్దీ ప్రాక్టీస్ చేస్తూ కీలకమైన నేటి మ్యాచ్ లో మునుపటి ఫామ్ ను అందుకోవాలని చూస్తున్నారు. త్రో డౌన్ ప్రాక్టీస్ చేయడం.. నెట్స్‌లో వివిధ రకాల షాట్‌లను ప్రయత్నించడం లాంటివి చేశారు. దీనికి సంబంధించిన వీడియో ఐసీసీ ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. పాకిస్తాన్‌పై రోహిత్, కోహ్లీ జోడించిన 12 రన్సే తొలి వికెట్‌కు అత్యుత్తమ భాగస్వామ్యం. మిడిలార్డర్‌లో ఎవరో ఒకరు ఆదుకోవడం.. బౌలర్లు అద్భుత పెర్ఫామెన్స్ చేస్తుండటంతో ఇండియా ముందుకొస్తోంది. తొలి రౌండ్‌లో 1, 4, 0 స్కోర్లతో నిరాశ పరిచిన విరాట్ కోహ్లీ.. సూపర్ 8లో 24 బంతుల్లో 24 రన్స్ చేశాడు. ఈ ఫార్మాట్‌కు ఈ స్ట్రయిక్ రేట్ ఏమాత్రం సరిపోదు. రోహిత్ విషయానికి వస్తే ఐర్లాండ్‌పై ఫిఫ్టీ తర్వాత చివరి మూడు ఇన్నింగ్స్‌ల్లో వరుసగా 13, 3, 8 స్కోర్లతో ఫెయిలయ్యాడు.

## టీమిండియా ప్రపంచ రికార్డ్ బ్రేక్ చేసిన ఆస్ట్రేలియా..



బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో 44వ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 140 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించిన ఆస్ట్రేలియా 11.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 100 పరుగులు చేసింది. వర్షం కురవడంతో డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం ఆస్ట్రేలియా జట్టును విజేతగా ప్రకటించారు. టీ20



ప్రపంచ కప్‌లోని సూపర్-8 మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించడం ద్వారా ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. ఈ విజయంతో టీ20 ప్రపంచకప్‌లో ఆసీస్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. అలాగే, టీమిండియా ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడం విశేషం. అంటే, టీ20 ప్రపంచకప్ చరిత్రలో వరుసగా అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా ఆస్ట్రేలియా జట్టు రికార్డు సృష్టించింది. 2022 నుంచి మొదలైన ఆసీస్ జట్టు విజయాల పరంపర ఈసారి కూడా కొనసాగింది. దీంతో భారత జట్టు పేరిట ఉన్న రికార్డు బద్దలైంది. 2012-2014 టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు వరుసగా 7 మ్యాచ్‌లు గెలిచింది. దీని ద్వారా రెండు ప్రపంచకప్‌లలో వరుసగా ఏడు విజయాలు నమోదు చేసి ప్రపంచ రికార్డ్ సృష్టించింది. ఇప్పుడు ఈ రికార్డును బద్దలు కొట్టడంలో ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించింది. 2022-2024 టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా వరుసగా 8 విజయాలను నమోదు చేసింది. దీంతో టీ20 ప్రపంచకప్ చరిత్రలో వరుసగా అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా నిలిచింది. ఆస్ట్రేలియా జట్టు వరుస విజయాల పరంపరకు బ్రేక్ వేసేందుకు టీమ్ ఇండియాకు చక్కటి అవకాశం ఉంది. జూన్ 24న జరగనున్న సూపర్-8 మ్యాచ్‌లో భారత్-ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిస్తే ఆసీస్ వరుస విజయాలకు బ్రేక్ పడినట్లే.

## గిల్ క్రిస్ట్, సంగక్కర రికార్డులను గల్లంతు చేసాడు.. ముమ్ముందు పంత్ ఎన్ని అద్భుతాలు చేస్తాడో..



టి20 వరల్డ్ కప్ లో టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ అద్భుతమైన ప్రతిభ చూపుతున్నాడు . తిరుగులేని ఫామ్ తో టీమ్ ఇండియాకు అవసరమైన పరుగులు సాధిస్తున్నాడు. విజయాల్లో కీలక భూమిక పోషిస్తున్నాడు. రోడ్డు ప్రమాదానికి గురై.. చాలా రోజులు మంచానికే పరిమితమై.. ఇబ్బంది పడిన రిషబ్ పంత్.. ఫినిక్స్ పక్షి లాగా మళ్లీ మైదానంలోకి తిరిగి వచ్చాడు. ఐపీఎల్ లో ఢిల్లీ జట్టు కెప్టెన్ గా అదరగొట్టిన రిషబ్.. టి20 వరల్డ్ కప్ లోనూ అదే ఫామ్ కొనసాగిస్తున్నాడు. గురువారం ఆఫ్ఘనిస్తాన్ జట్టుతో జరిగిన సూపర్ -8 మ్యాచ్లో అయితే ఏకంగా గిల్ క్రిస్ట్, సంగక్కర వంటి వారి రికార్డులను బద్దలు కొట్టాడు. గతంలో కీపర్ లకు సాధ్యం కాన్ రికార్డులను తను అధిగమించాడు. ఎబి డివిలియర్స్, గిల్ క్రిస్ట్, సంగక్కర రికార్డులను గల్లంతు చేసాడు. ఇటీవల ఆఫ్ఘనిస్తాన్ జట్టుతో జరిగిన సూపర్ -8 మ్యాచ్ లో పంత్ కేవలం 20 పరుగులు మాత్రమే చేశాడు. ఆ పరుగులు టీమిండియా విజయానికి కీలకంగా మారాయి. అంతేకాదు వికెట్ కీపింగ్ కూడా అద్భుతంగా చేశాడు. ఏకంగా మూడు క్యాచ్ లు అందుకున్నాడు. ఇప్పటికే ఈ టోర్నీలో అతడు 10 ఔట్లలో తన వంతు పాత్ర పోషించాడు. తద్వారా టి20 వరల్డ్ కప్ చరిత్రలో ఒక ఎడిషన్లో అత్యధిక ఔట్లలో పాలుపంచుకున్న వికెట్ కీపర్ గా రిషబ్ పంత్ చరిత్ర సృష్టించాడు. గతంలో ఈ రికార్డు లెజెండరీ వికెట్ కీపర్, ఆడం ఆడం గిల్ క్రిస్ట్, సంగక్కర పేరు మీద ఉండేది. వీరు ముగ్గురు కలిసి ఒకే టి20 వరల్డ్ కప్ లో తొమ్మిది డిస్మిసల్స్ లో పాలుపంచుకున్నారు. ఆఫ్ఘనిస్తాన్ జట్టుతో జరిగిన మ్యాచ్ లో పంత్ గుర్భాజ్, నాయిబ్, నవీన్ ఉల్ హక్ ఇచ్చిన క్యాచ్ లు అందుకొని, ఈ రికార్డును తన పేరు మీద లిఖించుకున్నాడు.రిషబ్ పంత్ 2021 %%20 వరల్డ్ కప్ లో టీమిండియా లోకి వికెట్ కీపర్ గా ఎంట్రీ ఇచ్చాడు. అయితే ఆటోర్నిలో టీమిండియా గ్రూప్ దశలోనే ఇంటి బాట పట్టింది. ఇక 2022 %%20 వరల్డ్ కప్ లో దినేష్ కార్తీక్ వికెట్ కీపర్ గా బాధ్యతలు చేపట్టాడు. రోడ్డు ప్రమాదానికి గురై ఏడాదిన్నర పాటు అంతర్జాతీయ క్రికెట్ కు పంత్ దూరమయ్యాడు. ఆ తర్వాత కోలుకొని అటు బ్యాటింగ్, ఇటు వికెట్ కీపింగ్ లో రాణిస్తున్నాడు.

## రెండు పతకాలపై ధీరజ్ గురి

### వ్యక్తిగత, మిక్స్‌డ్ విభాగాల్లో ముందంజ



అంటాల్యా (టర్కీ): ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్-3 టోర్నీ పురుషుల రికర్వ్ విభాగంలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ బొమ్మదేవర ధీరజ్ రెండు పతకాల రేసులో నిలిచాడు. రికర్వ్ మిక్స్‌డ్ విభాగంలో భజన్ కౌర్‌తో కలిసి ధీరజ్ ఆదివారం కాంస్య పతకం కోసం పోటీపడనున్నాడు. దాంతోపాటు పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగంలోనూ ధీరజ్ సెమీఫైనల్ చేరుకున్నాడు. వ్యక్తిగత విభాగం క్వార్టర్ ఫైనల్లో ధీరజ్ 7-3 (28-29, 28-27, 29-29, 28-27, 30-27)తో వెటెర్ (జర్మనీ)పై గెలిచాడు. మిక్స్‌డ్ విభాగం సెమీఫైనల్లో ధీరజ్-భజన్ కౌర్ ద్వయం 3-5 (37-34, 36-38, 37-37, 36-38)తో జెన్ హన్‌యంగ్-లీ వూసియోక్ (కొరియా) జంట చేతిలో ఓడింది.

# సూర్య షో..ప్రపంచకప్ సూపర్-8లో భారత్ బోణీ!



ఐసీసీ టీ-20 ప్రపంచకప్ లో భారత్ బోణీ కొట్టింది. 10వ ర్యాంకర్ అఫ్ఘనిస్థాన్ ను 47 పరుగులతో చిత్తు చేసింది. అమెరికా, కరీబియన్ ద్వీపాలు వేదికలుగా జరుగుతున్న 2024 టీ-20 ప్రపంచకప్ సూపర్-8 రౌండ్లో టాప్ ర్యాంకర్ భారత్ తొలిగెలుపుతో శుభారంభం చేసింది. బార్బడోస్ కెన్సింగ్టన్ ఓవల్ వేదికగా జరిగిన పోరులో అఫ్ఘనిస్థాన్ పై 47 పరుగులతో విజయం సాధించింది.

### రోహిత్, విరాట్ వెలవెల...

డే-మ్యాచ్ గా జరిగిన ఈ పోరులో కీలక టాస్ నెగ్గిన భారత్..ముందుగా బ్యాటింగ్ ఎంచుకొంది. తుదిజట్టులోకి సిరాజ్ కు బదులుగా చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ను చేర్చుకోడం ద్వారా స్పిన్ బౌలింగ్ విభాగాన్ని మరింత పటిష్టం చేసుకొంది. సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ- విరాట్ కోహ్లీలతో భారత ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ ను పవర్ ప్లే ఓవర్లలో అఫ్ఘన్ బౌలర్లు సమర్థవంతంగా అడ్డుకొన్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ (8), మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ( 24 ) దూకుడుగా ఆడటానికి ప్రయత్నించి విఫలమయ్యారు. బ్యాటింగ్ కు అంత అనుకూలంగా లేని కెన్సింగ్టన్ ఓవల్ పిచ్ పైన నానాపాట్లు పడాల్సి వచ్చింది. మొదటి 9 ఓవర్లలో భారత్ 63 పరుగులకే మూడు టాపార్డర్ వికెట్లు నష్టపోయి ఎదురీత మొదలు పెట్టింది. వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ 4 ఫోర్లతో 20 పరుగుల స్కోరుకు అవుటైన తరుణంలో క్రీజులోకి అడుగుపెట్టిన ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ బ్యాటర్, మిస్టర్ 360 హిట్టర్ సూర్యకుమార్ యాదవ్ ఆచితూచి ఆడుతూ పరిస్థితిని చక్కదిద్దటానికి ప్రయత్నించాడు.

### మిస్టర్ 360 సరికొత్త రికార్డు...

ఆల్ రౌండర్ శివం దూబే సైతం కేవలం 10 పరుగుల స్కోరుకే వెనుదిరిగడంతో..జట్టు భారమంతా సూర్య-పాండ్యాల జోడీపైన పడింది. ఈ ఇద్దరూ 5వ వికెట్ కు 60 పరుగుల కీలక భాగస్వామ్యంతో గట్టిపునాది వేశారు. పాండ్యా 32, జడేజా 7, అక్షర్ పటేల్ 12 పరుగులు సాధించడం ద్వారా సూర్యాకు తోడుగా నిలిచారు. ఓ వైపు వికెట్లు పడుతున్నా సూర్య తనదైన శైలిలో ఆడి 28 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 53 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. సూర్య పుణ్యమా అంటూ భారత్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 181 పరుగుల స్కోరు సాధించగలిగింది. అఫ్ఘన్ బౌలర్లలో కెప్టెన్ కమ్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ 3 వికెట్లు, పేసర్ ఫజుల్ హక్ ఫరూకీ 3 వికెట్లు పడగొట్టారు.

### చుక్కలు చూపించిన బుమ్రా...

182 పరుగుల విజయలక్ష్యంతో చేజింగ్ కు దిగిన అఫ్ఘన్ టాపార్డర్ కు భారత ఓపెనింగ్ బౌలర్ బుమ్రా పట్టపగలే చుక్కలు చూపించాడు. కట్టర్లకు యార్కర్లు జోడించడం ద్వారా వీరవిహారమే చేశాడు. ఓపెనర్లు హజ్రతుల్లా జజాయ్ 2, రహంతుల్లా గుర్బాజ్ 11 వికెట్లను బుమ్రా పడగొడితే..ఇబ్రహీం జద్రాన్ ను స్పిన్నర్ అక్షర్ పటేల్ అవుట్ చేయడంతో పవర్ ప్లే ఓవర్లు ముగియకుండానే అఫ్ఘన్ మూడు టాపార్డర్ వికెట్లు కోల్పోడం ద్వారా మరి కోలుకోలేకపోయింది. రెండోడౌన్ బ్యాటర్ గుల్బదీన్ నయబ్ 17 పరుగులు మాత్రమే సాధించి..చైనామన్ స్పిన్నర్ కుల్దీబ్ బౌలింగ్ లో చిక్కాడు. దీంతో..అఫ్ఘన్ గెలుపు భారం వచ్చి అజంతుల్లా- నజీబుల్ జద్రాన్ ల జోడీ పైన పడింది. మిడిల్ఓవర్లలో అఫ్ఘన్ ను భారత్ బౌలర్లు పూర్తిస్థాయిలో కట్టడి చేయగలిగారు. అజంతుల్లా 26, నజీబుల్లా 19, మహ్మద్ నబీ 14, నూర్ అహ్మద్ 12 పరుగులు మాత్రమే చేయడంతో అఫ్ఘన్ జట్టు 20 ఓవర్లలో 134 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో బుమ్రా తన కోటా 4 ఓవర్లలో 1 మేడిన్ తో 7 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు, అర్షదీప్ సింగ్ 3 వికెట్లు, కుల్దీప్, జడేజా, అక్షర్ తలో వికెట్ పడగొట్టారు. 47 పరుగుల భారత విజయంలో ప్రధానపాత్ర వహించిన సూర్యకుమార్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

### విరాట్ సరసన సూర్య...

టీ-20 చరిత్రలో ఇప్పటి వరకూ విరాట్ కోహ్లీ పేరుతో ఉన్న అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుల రికార్డును సూర్య తెరమరుగు చేశాడు. అఫ్ఘనిస్థాన్ తో జరిగిన మ్యాచ్ ద్వారా 15వసారి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా సూర్యకుమార్ నిలువగలిగాడు. విరాట్ 113 అంతర్జాతీయ టీ-20ల్లో 15 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు గెలుచుకొంటే...సూర్య కేవలం 64మ్యాచ్లు, 61 ఇన్నింగ్స్ లోనే ఈ ఘనత సాధించగలిగాడు. సూపర్-8 రౌండ్లో తన రెండోమ్యాచ్ ను బంగ్లాదేశ్ తో భారత్ ఆడనుంది. శనివారం రాత్రి 8 గంటలకు అంటీగాలోని సర్ వివియన్ రిచర్డ్స్ స్టేడియం వేదికగా ఈ పోటీ జరుగనుంది.

# కోపా కప్ లో మెస్సీ...యూరోకప్ లో రొనాల్డో రికార్డులు!

ఆధునిక సాకర్ గ్రేట్లు లయనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో ఒక్కరోజు వ్యవధిలో అరుదైన ఘనత సాధించారు. ప్రపంచ ఫుట్ బాల్ నేటితరం దిగ్గజ ఆటగాళ్ల జోడీ లయనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో కేవలం తమకే సాధ్యమైన రికార్డులు నెలకొల్పారు. గత పుష్కరకాలంగా ప్రపంచ సాకర్ ను తమ ఆటతీరుతో ఓలలాడిస్తూ వస్తున్న అర్జెంటీనా స్టార్ లయనల్ మెస్సీ, పోర్చుగీస్ వండర్ క్రిస్టియానో రొనాల్డో లేటు వయసులోనూ అరుదైన ఘనత సాధిస్తూ తమకు తామే సాటిగా నిలిచారు.

### కోపా అమెరికా కప్ లో మెస్సీ టాప్...

దక్షిణ అమెరికా ఖండ దేశాల ఫుట్ బాల్ టోర్నీ ..కోపా అమెరికా కప్ లో లయనల్ మెస్సీ అరుదైన రికార్డు నెలకొల్పాడు. అమెరికా వేదికగా జరుగుతున్న 2024 కోపా కప్ లో డిఫెండింగ్ చాంపియన్ హోదాలో అర్జెంటీనా బరిలోకి దిగడమే కాదు..గ్రూపు ప్రారంభమ్యాచ్ లో కెనడాను 2-0 గోల్స్ తో అధిగమించింది. అట్లాంటా సాకర్ స్టేడియంలో జరిగిన ఈ పోరు రెండోభాగంలో రెండుగోల్స్ సాధించడం ద్వారా అర్జెంటీనా విజేతగా నిలిచింది. జూలియన్ అల్వేరెజ్, లాటారో మార్టినెజ్ చెరో గోలు సాధించడం ద్వారా అర్జెంటీనాకు తొలి విజయం అందించారు. అయితే..వెటరన్ లయనల్ మెస్సీ గోలు సాధించడంలో సఫలం కాలేకపోయినా..అత్యధిక కోపాకప్ మ్యాచ్ లు ఆడిన ప్లేయర్ గా సరికొత్త రికార్డు నెలకొల్పాడు. తన కెరియర్ లో 7వ కోపాకప్ లో పాల్గొంటూ 35వ మ్యాచ్ ఆడటం ద్వారా అగ్రస్థానంలో నిలిచాడు. ఇప్పటి వరకూ చిలీ గోల్ కీపర్ సెర్గియో లివింగ్ స్టోన్ పేరుతో ఉన్న 34 కోపా మ్యాచ్ ల రికార్డును తెరమరుగు చేశాడు. సెర్గియో 1942 నుంచి 1953 మధ్యకాలంలో 34 మ్యాచ్ లు ఆడటం ద్వారా చరిత్ర సృష్టించాడు. ప్రపంచకప్ తరహాలోనే నాలుగేళ్లకోమారు కోపా అమెరికా ప్రపంచకప్ పోటీలను నిర్వహిస్తూ వస్తున్నారు. బ్రెజిల్, చిలీ, కొలంబియా, ఉరుగ్వే లాంటి జట్లు అర్జెంటీనాకు ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నాయి.



### యూరోకప్ లో రొనాల్డో జోరు....

మరోవైపు..పోర్చుగల్ సూపర్ స్టార్ , మెస్సీ ప్రధాన ప్రత్యర్థి క్రిస్టియానో రొనాల్డో తన కెరియర్ లో వరుసగా ఆరో యూరోపియన్ కప్ టోర్నీలో పాల్గొనడం ద్వారా ఓ అసాధారణ రికార్డు నెలకొల్పాడు. జర్మనీ వేదికగా జరుగుతున్న 2024 యూరోకప్ గ్రూప్ - డీ లీగ్ పోరులో చెక్ రిపబ్లిక్ తో లీప్ జిగ్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్ లో పాల్గొనడం ద్వారా రొనాల్డో ఈ ఘనత సాధించాడు. ఆరువేర్వేరు యూరోకప్ టోర్నీలలో పాల్గొన్న తొలి, ఏకైక ఆటగాడిగా రొనాల్డో చరిత్ర సృష్టించాడు. 2004 యూరోకప్ లో టీనేజర్ గా అరంగేట్రం చేసిన రొనాల్డో 2008, 2012, 2016, 2020 టోర్నీలలో పాల్గొనడమే కాదు..ప్రస్తుత 2024 చాంపియన్షిప్ లో సైతం ఆడుతూ డబుల్ హ్యాట్రిక్ టోర్నీలు ఆడిన మొనగాడిగా నిలిచాడు. 2016 యూరోకప్ టోర్నీలో రొనాల్డో కెప్టెన్ గా పోర్చుగల్ విజేతగా నిలిచింది. ఎనిమిదేళ్ల విరామం తరువాత తిరిగి మరోసారి తనజట్టును చాంపియన్ గా నిలపడం కోసం రొనాల్డో 39 సంవత్సరాల లేటు వయసులో పోటీకి దిగడం విశేషం. ఇటు రొనాల్డో..అటు మెస్సీల కెరియర్ లో ఇదే ఆఖరి యూరోకప్, కోపాకప్ టోర్నీలు కానున్నాయి.

# టీ20 వరల్డ్ కప్‌లో సంచలనం.. ఆస్ట్రేలియాను చిత్తుచేసిన అఫ్ఘానిస్థాన్

టీ20 వరల్డ్ కప్‌లో మరో సంచలనం నమోదయింది. సూపర్-8 పోరులో ఆస్ట్రేలియాపై అఫ్ఘానిస్థాన్ 21 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్ఘాన్ 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 148 రన్స్ చేసింది. ఓపెనర్లు గుర్బాజ్ (60), ఇబ్రహీం జద్రాన్ (51) అర్ధ సెంచరీలతో అదరగొట్టారు. ఆసీస్ పేసర్ ప్యాట్ కమిన్స్ టీ20 ప్రపంచకప్‌లో వరుసగా రెండోసారి హాట్రిక్ వికెట్లు తీశాడు. కాగా, స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడానికి ఆసీస్ బ్యాట్స్‌మెన్ అష్టకష్టాలు పడ్డారు. అఫ్ఘాన్ బౌలర్ల ధాటికి సహచరులంతా వెనుతిరుగుతున్నా గ్లెన్ మ్యాక్స్ వెల్ ఒంటరి పోరాటం చేశాడు. 59 పరుగులు చేసిన అతడు.. అవతలి ఎండ్ నుంచి సపోర్ట్ లభించకపోవడంతో జట్టును విజయ తీరాలకు చేర్చలేకపోయాడు. చివరికి 19.2 ఓవర్లలో 127 రన్స్‌మాత్రమే చేసిన ఆసీస్ ఓటమిని మూటగట్టుకున్నది. జట్టులో మిచెల్ మార్ష్, మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టొయినీస్ మాత్రమే రెండంకెల స్కోర్లు చేయడం గమనార్హం. అఫ్ఘాన్ విజయంలో బౌలర్ గుల్బాదిన్ నైబ్ కీలకపాత్ర పోషించాడు. 20 పరుగులు మాత్రమే ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు. నవీనుల్ హక్ 3 వికెట్లు తీయగా, రషీద్ ఖాన్, ఒమర్జాయ్ చెరో వికెట్ తీశారు. దీంతో గ్రూప్-1లో చెరో గెలుపుతో ఆసీస్, అఫ్ఘాన్ సెమీస్ రేసులో నిలిచాయి. భారత్ ఇప్పటికే సెమీస్ బెర్తును దాదాపు ఖరారు



చేసుకున్న విషయం తెలిసిందే.



### వరల్డ్‌కప్‌లో చరిత్ర సృష్టించిన కమ్మిన్స్

ఆస్ట్రేలియా స్టార్ పేస్ బౌలర్ ప్యాట్ కమ్మిన్స్ చరిత్ర సృష్టించాడు. టీ20 వరల్డ్‌కప్‌లో రెండు సార్లు హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా కమ్మిన్స్ రికార్డులకెక్కాడు. టీ20 ప్రపంచకప్ సూపర్ 8 స్టేజ్‌లో భాగంగా ఇవాళ కింగ్‌స్టన్ వేదికగా జరిగిన ఆఫ్గనిస్తాన్‌తో మ్యాచ్‌లో హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టిన కమ్మిన్స్.. ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. 31 ఏళ్ల కమ్మిన్స్.. ఇన్నింగ్స్ 18వ ఓవర్ చివరి బంతిలో అఫ్గానిస్తాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌ను ఔట్ చేశాడు. ఆ తర్వాత 20వ ఓవర్‌లో వరుస బంతుల్లో కరీం జనత్, గుల్బాదిన్ నైబ్‌లను ఔట్ చేసి హ్యాట్రిక్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. అంతకుముందు ఇదే వరల్డ్‌కప్ సూపర్ 8 స్టేజ్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ కమ్మిన్స్ హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టి సత్తాచాటాడు. దీంతో వరల్డ్‌కప్ చరిత్రలోనే రెండు సార్లు హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా కమ్మిన్స్ నిలిచాడు. కమ్మిన్స్ టీ20 కెరీర్‌లో అతనికి ఇది ఫస్ట్ హ్యాట్రిక్. జూనియర్స్ ఆడుతున్న సమయంలో కొన్ని హ్యాట్రిక్ వికెట్లు తీశానని, కానీ ఆస్ట్రేలియా తరపున హ్యాట్రిక్ తీయడం ఇదే మొదటిసారి అని ప్యాట్ కమ్మిన్స్ తెలిపాడు. ఆసీస్ తరపున గతంలో ఆస్టన్ అగర్, నాథన్ ఎల్లిస్‌లు టీ20ల్లో హ్యాట్రిక్ తీశారు. ఆ క్లబ్‌లో చేరడం సంతోషంగా ఉందన్నాడు. గతంలో ఆస్ట్రేలియా తరపున టీ20ల్లో బ్రెట్ లీ హ్యాట్రిక్ తీశాడు. 2007 వరల్డ్‌కప్‌లో అతను ఆ రికార్డును నమోదు చేశాడు. 17 ఏళ్ల తర్వాత మళ్లీ ఆసీస్ బౌలర్ వరల్డ్‌కప్‌లో హ్యాట్రిక్ తీయడం విశేషం. 2021లో వరల్డ్‌కప్‌లో ఐర్లాండ్ బౌలర్ కర్టిస్ క్యాంపర్, శ్రీలంక స్పిన్నర్ హసరంగ, సౌతాఫ్రికా బౌలర్ రబడలు తమ పేరిట హ్యాట్రిక్ నమోదు చేశారు. ఇక 2022లో యూఏఈ బౌలర్ కార్తీక్ మరియప్పన్, ఐర్లాండ్ బౌలర్ జోషువా లిటిల్ హ్యాట్రిక్ తీసుకున్నారు.

# 2024లో మల్టీబ్యాగర్లుగా మారిన 7 పెన్నీ స్టాక్స్.. ధర రూ. 50 లోపే



సర్వేలో పాల్గొని ఐఫోన్ 15 గెలుచుకొనే అవకాశం పొందండిఈ స్టాక్ 2024 లో ఇప్పటివరకు ఏకంగా 354 శాతం రిటర్నులు అందించింది. ప్రస్తుతం షేరు ధర రూ. 35 గా ఉంది. గత 6 నెలల్లోనే 628 శాతానికిపైగా పెరిగింది. ఈ కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 1,810 కోట్లుగా ఉంది.?సన్ షైన్ క్యాపిటల్ - స్టాక్ జనవరి నుంచి ఇప్పటివరకు 227 శాతం పెరిగింది. ప్రస్తుత మార్కెట్ ధర రూ. 4 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ. 400 కోట్లుగా ఉంది.హిందుస్తాన్ మోటార్స్ -ఈ స్టాక్ ఈ ఏడాది ఇప్పటివరకు 140 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం షేరు దర రూ. 38 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 804 కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 48.60 గా ఉంది.విపుల్ ఎఱజూబశ్రీఈ స్టాక్ 2024 లో ఇప్పటివరకు 137 శాతం లాభాలు ఇచ్చింది. ప్రస్తుతం షేరు ధర రూ. 41 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 491 కోట్లుగా ఉంది.పాలిటెక్స్ -ఈ స్టాక్ ఈ ఏడాది ఇప్పటివరకు 112 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం రూ. 12 వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 315 కోట్లుగా ఉంది.?పీవీపీ వెంచర్స్ -ఈ స్టాక్ 2024 లో 102 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం షేరు ధర రూ. 29 వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 740 కోట్లుగా ఉంది.విన్ ట్రాన్ ఇన్ఫర్మాటిక్స్ - ఈ స్టాక్ ఈ ఏడాది 101 శాతం రిటర్నులు ఇచ్చింది. ప్రస్తుతం రూ. 30 ధర వద్ద ట్రేడ్ అవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 235 కోట్లుగా ఉంది.గమనిక: ఈ కథనం కేవలం సమాచారం కోసం మాత్రమే. స్టాక్స్ రికమండేషన్ కాదు. స్టాక్స్ ను కొనుగోలు చేయాలని లేదా విక్రయించాలని ఎకనామిక్ టైమ్స్ సూచించదు.

# మరణించిన వ్యక్తి ఆధార్ కార్డు ఏమౌతుందో తెలుసా..? ఆధార్ క్లోజ్ చేయవచ్చా.




బ్యాంకుకు వెళ్లాలన్నా, రైలు టిక్కెట్టు కొనాలన్నా మనం ముందుగా చూసేది ఆధార్ కార్డు ఉందా లేదా అన్నదే. ఆధార్ కార్డ్ మన గుర్తింపుతో పాటు ముఖ్యమైన పత్రం.ఇది లేకుండా ప్రస్తుతం ప్రభుత్వ, ప్రభుత్వేతర పనులు జరగడం లేదు. అయితే ఒక వ్యక్తి చనిపోతే అతని ఆధార్ కార్డును ఎవరూ దుర్వినియోగం చేయకుండా ఎలా చేయాలి. ఆధార్ కార్డును సరెండర్ చేయవచ్చా లేదా మూసివేయవచ్చా? ఈ కథనంలో తెలుసుకుందాం.ఆధార్ కార్డ్‌పై వ్రాసిన 12 అంకెల ప్రత్యేక సంఖ్య, పేరు, చిరునామా, వేలిముద్ర వంటి అన్ని ముఖ్యమైన సమాచారాన్ని కలిగి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఆధార్ కార్డు గురించి చాలా జాగ్రత్తగా ఉండాలి. తద్వారా ఎవరూ దానిని దుర్వినియోగం చేయలేరు. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు ఆధార్ కార్డుకు ఏమి జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? మరణించిన వ్యక్తి ఆధార్ కార్డును సరెండర్ చేయాలా లేదా మూసివేయాలా? టాప్ వేరియంట్.. కొనేముందు ఇవి తెలుసుకోండి!ఆధార్ కార్డును జారీ చేస్తుంది. మీరు మైనర్లు, నవజాత శిశువుల కోసం కూడా ఆధార్ కార్డును తీసుకోవచ్చు. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు అతని ఆధార్ కార్డును సరెండర్ చేయడం లేదా మూసివేయడం గురించి ఇంకా ఎటువంటి నియమాలు రూపొందించబడలేదు. అంటే మీరు మీ ఆధార్ కార్డును సరెండర్ చేయలేరు లేదా రద్దు చేయలేరు.అయితే ఆధార్ కార్డును సురక్షితంగా ఉంచడానికి ఆధార్ లాక్ సౌకర్యాన్ని అందిస్తుంది.ఆధార్ కార్డును లాక్ చేసిన తర్వాత దానిని ఉపయోగించలేరు. ఆధార్ కార్డును ఉపయోగించాలంటే ముందుగా దాన్ని అన్‌లాక్ చేయాలి. మీ కుటుంబంలో ఎవరైనా చనిపోతే మీరు అతని ఆధార్ కార్డును లాక్ చేయవచ్చు లేదా ఆధార్ కార్డ్‌ను ఎవరూ దుర్వినియోగం చేయకుండా సురక్షితంగా ఉంచుకోవచ్చు.

# ప్రపంచాన్నే వణికిస్తున్న ఒకే ఒక చిన్న కీటకం.. డైనోసార్లకంటే భయంకరంగా



కొన్ని విషయాలు వినడానికి సింపుల్‌గా అనిపిస్తుంటాయి కానీ.. అవి మాత్రమే తీవ్రంగా ప్రభావితం చేస్తుంటాయి. కొన్ని సమస్యలు ఇతరులు చెప్తుంటే విని ఓష్..అంతేనా.. అనుకుంటాం కానీ.. వాటి బాధ ప్రాబ్లమ్ ఫేస్ చేస్తున్నవారికే బాగా అర్థం అవుతుంది. ప్రజెంట్ బొద్దింకల విషయంలోనూ అదే జరుగుతోంది. చూడటానికి చిన్నగానే ఉండే ఈ కీటకాలు ఇండ్లల్లో, ఆఫీసుల్లో తిరగాడుతూ పెద్ద తలనొప్పిగా మారుతున్నాయి. వాటిని పారదోలడానికి ఎంత ప్రయత్నించినా చాలామంది విఫలం అవుతున్నారు. ఎందుకిలా?శరీర నిర్మాణంలోనే ప్రత్యేకతలుప్రపంచంలోనే అత్యంత పురాతనమైన కీటకాల్లో బొద్దింకలు ఒకటి. పరిమాణంలో చిన్నవే అయినా ఇవి అన్ని రకాల పర్యావరణ, వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ మనగలుగుతున్నాయి. వ్యర్థ పదార్థాలు, సబ్బులు, వాల్ పేపర్, పెయింట్, టపాసుల జిగురు, గుడ్డ ముక్కలు, బుక్ బైడింగ్‌లు, కేబుల్ వైర్లు.. ఇలా ప్రతిదీ వీటికి ఆహారంగా ఉపయోగపడుతుంది. దీంతోపాటు బొద్దింకలు తమ శరీర నిర్మాణంలోనే ప్రత్యేక లక్షణాలు, సామర్థ్యాలు కలిగి ఉంటాయని చెప్తున్నారు. అందుకే ఎవరైనా బొద్దింకల పట్టుకున్నప్పటికీ ఆ సందర్భంలో అవి పట్టుకున్న కాళ్ల భాగం నుంచి తమ శరీరాన్ని తెంచేసుకొని పారిపోతాయి. తర్వాత వాటికి కొత్త కాళ్లు కూడా వస్తాయి.డైనోసార్లకంటే కంటే బలమైనవి!శత్రువుల నుంచి, ప్రకృతి వైపరీత్యాల నుంచి తమను తాము రక్షించుకునే ఈ ప్రత్యేక లక్షణాలు బొద్దింకలలో సహజంగానే ఉంటున్నాయి. కాబట్టి అవి డైనోసార్లకంటే బలవంతమైనవని, భూమిపై అణుయుద్ధం జరిగినప్పటికీ అవి మనుగడసాగిస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటువంటి శారీరక లక్షణాల మూలంగానే పురాతన కాలంలో గ్రహశకలాలు భూమిని ఢీకొన్నప్పుడు, డైనోసార్లు నశించాయి కానీ బొద్దింకలు మాత్రం మనుగడ సాగించాయని చెప్తున్నారు.పరిస్థితులకు అనుగుణంగా..ఎటువంటి వెదర్‌లో అయినా తట్టుకోగలిగేలా బొద్దింకలు తమ శరీరాలను కుదించుకుంటాయి. పైగా వాటి శరీరాలు చదునుగా ఉంటాయి. దీని కారణంగా ఇబ్బందికర పరిస్థితుల్లో ఈజీగా తప్పించుకోగలుగుతాయి. ఎండ, వాన, వివిధ పరిస్థితుల్లో తాకిడి, ఉష్ణోగ్రతల్లో హెచ్చు తగ్గులు సంభవించినప్పుడు చాలా జంతువులు ఇబ్బంది పడుతుంటాయి. వాటికి తలదాచుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. కానీ బొద్దింకలకు ఆ ప్రాబ్లం అస్సలు ఉండదు. అవి ఏ పరిస్థితుల్లోనైనా చిన్న ఆకుచాటునో, నేల పగుళ్లలోనో ఆశ్రయం పొందుతాయి.ప్రమాదాన్ని పసిగట్టగానే..ఏదైనా ప్రమాదం సంభవిస్తుందని పసిగట్టగానే అవి తమ శరీరాన్ని కుంచింపజేసుకుని గుండ్రంగా ముడుచుకుంటాయి. అందుకే ప్రస్తుతం విపరీతమైన చలి ప్రాంతమైన అంటార్కిటికాలో మినహా ప్రపంచ వ్యాప్తంగా బొద్దింకలు పెద్ద సమస్యగా మారుతున్నాయి. అంటార్కిటికా వాతావరణంలో కూడా మూడు రోజులు బతికేస్తాయట. శాస్త్రవేత్తల ప్రకారం.. బొద్దింకలు 35 మిలియన్ సంవత్సరాల నుంచి ఈ భూమిపై మనుగడ సాగిస్త్ను్నయి. వీటిని శాశ్వతంగా ఎలా నివారించాలో ఇప్పటికీ పరిష్కారంలేని సమస్యగానే మిగిలిపోయింది.

# జియో యూజర్లకు అంబానీ గుడ్‌న్యూస్ అతి తక్కువ ధరల్లోనే జియో 5జీ స్మార్ట్ ఫోన్




రిలయన్స్ జియో ఏ నిర్ణయం తీసుకున్న అది సంచలనమే. టెలికం రంగంలో దూసుకుపోతున్న జియో.. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసకోబోతోంది. జియో నుంచి 5జీ స్మార్ట్‌ఫోన్‌ను తీసుకురానుంది.5 స్మార్ట్‌ఫోన్‌లో 6జీబీ ర్యామ్‌తో వస్తుంది. అంతేకాకుండా 128జీబీ, 256జీబీ ఇంటర్నల్ స్టోరేజీతోఉండనుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 16-మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరాను, 6-మెగాపిక్సెల్ సెల్ఫీ కెమెరా కూడా ఉంటుంది.ఈ స్మార్ట్‌ఫోన్‌లో 5000%పొూప్త% బ్యాటరీని కలిగి ఉంటుంది. మీరు 33 ఫాస్ట్ ఛార్జర్‌ని ఉపయోగించి సులభంగా ఛార్జ్ చేయవచ్చు. ఈ స్మార్ట్‌ఫోన్ పూర్తిగా ఛార్జ్ చేయడానికి 30 నిమిషాలు మాత్రమే పడుతుందట. 2 రోజుల వరకు ఛార్జింగ్ వస్తుంది.ఈ స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లే గురించి మాట్లాడినట్లయితే, ఇది 5.5 అంగుళాల డిస్‌ప్లేను కలిగి ఉంటుంది. దీనిలో మీరు 4 నాణ్యతతో వీడియోలను సులభంగా చూడవచ్చు.ఇప్పుడు చాలా మంది స్మార్ట్‌ఫోన్ ఎప్పుడు లాంచ్ అవుతుందని ఎదురు చూస్తున్నారు. ఈ స్మార్ట్‌ఫోన్ అధికారిక లాంచ్ తేదీ ఇంకా ప్రకటించలేదు. మీడియా నివేదికల ప్రకారం.. ఈ స్మార్ట్‌ఫోన్ జూన్ రెండవ లేదా మూడవ వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది.ఈ స్మార్ట్‌ఫోన్‌కు సంబంధించిన మొత్తం సమాచారాన్ని, విడుదల తేదీని కూడా పొందవచ్చు.ఈ స్మార్ట్‌ఫోన్ ధరను కూడా త్వరలో వెల్లడి కానుంది. అయితే ఈ ఫోన్ విడుదల సమయంలో రూ.3000 వరకు ఉండే అవకాశం కనిపిస్తోంది.

# రానున్న రోజుల్లో 36 శాతానికిపైగా పెరిగే అవకాశమున్న 5 మిడ్ క్యాప్ స్టాక్స్



విభిన్న రంగాలకు చెందిన ఐదు మిడ్ క్యాప్ స్టాక్స్ రాబోయే రోజుల్లో 36 శాతానికిపైగా రిటర్నులు అందించే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వీటికి సంబంధించిన వివరాలు కింది కథనంలో..ఐదు మిడ్ క్యాప్ స్టాక్స్ రాబోయే రోజుల్లో 37 శాతం వరకు వృద్ధి నమోదు చేసే అవకాశం ఉందని స్టాక్ మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వీటి పనితీరు గత నెలతో పోల్చితే మెరుగుపడినట్లు తెలిపారు. విభిన్న రంగాలకు చెందిన ఈ స్టాక్స్ కు సంబందించిన వివరాలు ఇప్పుడు చూద్దాం. సర్వేలో పాల్గొని ఐఫోన్ 15 గెలుచుకొనే అవకాశం పొందండిగేట్ వే డిస్ట్రిపార్క్‌ఈ స్టాక్ రానున్న రోజుల్లో 36.5 శాతం వరకు పెరగవచ్చని 13 మంది విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 70.9 శాతం రిటర్నులు అందించింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5,199 కోట్లుగా ఉంది. ఇది లాజిస్టిక్ కంపెనీ. ముంబై కేంద్రంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రస్తుతం షేరు ధర రూ. 108 గా ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 121 గా ఉంది.యూటీఐ ఏఎంసీఈ స్టాక్ రాబోయే రోజుల్లో 27.2 శాతం వరకు వృద్ధి చెందే అవకాశం ఉందని 12 మంది అనలిస్టులు అంచనా వేస్తున్నారు. దీనికి హెూల్డ్ రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 37.4 శాతం రిటర్నులు ఇచ్చింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 11,408 కోట్లుగా ఉంది. ఇది మ్యూచువల్ ఫండ్ కంపెనీ. ప్రస్తుతం షేరు ధర రూ. 921 వద్ద ట్రేడ్ అవుతోంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 651 గా ఉంది.గ్రీన్ లామ్ ఇండస్ట్రీస్‌ఈ స్టాక్ రాబోయే రోజుల్లో 24.8 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని 10 మంది అనలిస్టులు భావిస్తున్నారు. బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 70.4 శాతం లాభాలు ఇచ్చింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 6,843 కోట్లుగా ఉంది. ఈ కంపెనీ అలంకరణ ఉత్పత్తులను తయారు చేస్తుంది. ప్రస్తుతం షేరు ధర రూ. 584 వద్ద ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 637 గా ఉంది.కిర్లోస్కర్ ఆయిల్ ఇంజిన్స్‌ఈ స్టాక్ రానున్న రోజుల్లో 22.5 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ముగ్గురు అనలిస్టులు అంచనా వేస్తున్నారు. స్ట్రాంగ్ బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 161.9 శాతం రిటర్నులు ఇచ్చింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 15,989 కోట్లుగా ఉంది. ఈ కంపెనీ ఇంజిన్లు, జెన్ సెట్లు, పంపు సెట్లు, ఇతర విడి భాగాల తయారీలో నిగమ్నమై ఉంది. ప్రస్తుతం షేరు ధర రూ. 1,354 గా ఉంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 1,365 గా ఉంది.సంబంధిత వార్తలు గతేడాది అక్షయ తృతీయ నుంచి ఈ అక్షయ తృతీయ వరకు మల్టీబ్యాగర్ రిటర్నులు ఇచ్చిన గోల్డ్ స్టాక్స్..అదిరిపోయే లాభాలు ఇచ్చిన టాటా స్టీల్ మద్దతు గల పెన్నీ స్టాక్.. 2024లోనే 148 శాతం రిటర్నులు.. ఒక్క వారంలోనే 15 నుంచి 80 శాతం వరకు పెరిగిన 8 పెన్నీ స్టాక్స్.. ధర రూ. 5 లోపే..ఆర్కియన్ కెమికల్ ఇండస్ట్రీస్‌ఈ స్టాక్ రాబోయే రోజుల్లో 15.9 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఇద్దరు అనలిస్టులు భావిస్తున్నారు. స్ట్రాంగ్ బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 15.6 శాతం రిటర్నులు ఇచ్చింది కంపెనీ మార్కెట్ విలువ రూ. 7,822 కోట్లుగా ఉంది. షేరు ధర ప్రస్తుతం రూ. 837 వద్ద ట్రేడ్ అవుతోంది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 837 గా ఉంది.గమనిక: ఇది కేవలం విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. ఎకనామిక్ టైమ్స్ స్టాక్స్ ను కొనుగోలు చేయాలని లేదా విక్రయించాలని సూచించదు. స్టాక్స్ లో పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# ఎంసీఎక్స్‌లో తగ్గిన బంగారం ధర.. ఇక గోల్డ్ రేట్లు దిగొస్తాయా? నిపుణుల మాటేంటి?



బంగారం ధరలు రికార్డ్ స్థాయికి చేరుకున్న సంగతి తెలిసిందే. రోజు రోజుకు పెరుగుతున్న ధరలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే, ఇవాళ ఎంసీఎక్స్ మార్కెట్‌లో బంగారం ధరలు అర శాతం మేర దిగివచ్చాయి. మరి దేశీయంగా గోల్డ్ రేట్లు ఇక దిగివస్తాయా? వరుసగా తగ్గుదల నమోదవుతుందా? బులియన్ మార్కెట్ నిపుణులు ఏమంటున్నారు? ఓసారి తెలుసుకుందాం. మంగళవారం మే 21వ తేదీన దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్‌లో ఉదయం ట్రేడింగ్ సెషన్‌లో బంగారం ధరలు గణనీయంగా తగ్గాయి. స్పాట్ మార్కెట్ల నుంచి తగ్గిన డిమాండ్, బలహీనమైన ప్రపంచ మార్కెట్ల సంకేతాలు ఇందుకు కారణంగా తెలుస్తోంది. మరోవైపు.. అమెరికా డాలర్ విలువ పెరగడంతో బులియన్ అనేది సేఫ్ హెవవెన్ అంచనాలను తగ్గించింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు రికార్డ్ హై నుంచి దిగివచ్చాయి. ఈ క్రమంలో దేశీయంగా బంగారం ధరలు ఇక తగ్గుముఖం పడతాయా? బులియన్ మార్కెట్ నిపుణులు ఏమంటున్నారు?మరోవైపు.. బుధవారం విడుదల కానున్న ఫెడరల్ రిజర్వ్ చివరి పాలసీ మీటింగ్ నిర్ణయాల కోసం పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఎదురుచూస్తున్నారు. ఇటీవలి కాలంలో బంగారం ధరలను పెంచే ప్రధాన కారణాలలో ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు ఒకటిగా చెప్పవచ్చు. దాంతో పాటు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణం, స్థూల ఆర్థిక అనిశ్చితులు సైతం బంగారం ధర ఈ ఏడాది రికార్డు స్థాయిలను తాకేందుకు దోహదపడ్డాయి. దేశీయ మార్కెట్లో జూన్ 5 డెలివరీలకు సంబంధించిన ఎంసీఎక్స్ గోల్డ్ ధర ఉదయం 11 గంటలకు 0.64 శాతం తగ్గి 10 గ్రాములకు రూ.73,892గా నమోదైంది.మరి ఎంసీఎక్స్ మార్కెట్లో ధరలు తగ్గిన క్రమంలో బంగారం కొనుగోలుదారుల వ్యూహాలు ఏమిటి? నిపుణులు ఏం చెబుతున్నారు? అంటే రానున్న రోజుల్లోనూ బంగారం ధరల్లో అస్థిరత కొనసాగవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అంటే మరి కొన్ని రోజుల పాటు హెచ్చుతగ్గులు కొనసాగుతాయని అర్థమవుతోంది. కామెక్స్ గోల్డ్ ధరలు సోమవారం రోజున ఔన్సుకు 2454 డాలర్ల ఆల్ టైమ్ హై నుంచి దిగివచ్చినట్లు కోటక్ సెక్యూరిటీస్ సీనియర్ మేనేజర్ కన్యాంత్ ఛైన్వాలా తెలిపారు. ఫెడ్ అధికారుల వ్యాఖ్యలు బంగారం ధరల తగ్గింపునకు కారణమైనట్లు చెప్పారు.

# జాగ్రత్త నాన్ స్టిక్ వంటసామాన్లు వాడితే డేంజర్..




ప్రస్తుతం చాలామంది ఇంట్లో ఉన్న కిచెన్లు అద్దంలా మెరుస్తున్నాయి. ఎందుకంటే కిచెన్ లో ఎక్కువగా నాన్ స్టిక్ పాత్రలే వాడుతున్నారు. ఇవి వాడటం వల్ల బౌల్స్ క్లీన్ చేయడం ఈసీ, ఫుడ్ ఆయిల్ కూడా ఆదా అవుతుంది.కానీ.. వీటి వల్ల ఆరోగ్యానికి ముప్పు ఉందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ తేల్చి చెప్తోంది. హై టెపరేచర్ లో నాన్ స్టిక్ పై వంట చేసినప్పుడు అందులో నుంచి టాక్సిన్స్ విడుదల అవుతాయని %×జవీ=% హెచ్చరిస్తుంది.నాన్ స్టిక్ పాత్రలతో ఈ రోగాలు వస్తాయినాన్ స్టిక్ ప్యాన్ పై ఉన్న టెఫ్లాన్ కోట్టింగ్ అరిపోయినట్లైతే వాటిని వాడకూదని తాజాగా %×జవీ=% మార్గదర్శకాలు విడుదల చేసింది. నాన్?స్టిక్ పాత్రలను ఉపయోగించడం వల్ల క్యాన్సర్, సంతానోత్పత్తి, శరీర నొప్పులు, హార్మోన్లలో అసమతుల్యత, తలనొప్పి వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ వెల్లడించింది.మనం యూజ్ చేసే నాన్?స్టిక్ పాత్రలను పాలీ టెట్రాఫ్లోరో ఎథిలిన్(%ఖఖీఙ%) అనే పదార్థంతో తయారుచేస్తారు. ఈ పదార్థాన్నే టెఫ్లాన్ అని కూడా పిలుస్తారు. కార్బన్, ఫ్లోరిన్ పరమాణువులతో టెఫ్లాన్ అనే సింథటిక్ రసాయన పదార్థం తయారవుతుంది. దీన్ని అడుగు భాగాన పోతగా పోసి నాన్?స్టిక్ పాత్రలను తయారు చేస్తారని నిపుణులు చెబుతున్నారు. ఆ విధంగా తయారుచేసిన నాన్?స్టిక్ పూతపై ఏ చిన్న గీత పడినా టెఫ్లాన్ కోటింగ్ నుంచి విష వాయువులు, డేంజర్స్ కెమికల్స్ కుక్ చేసుకునే పదార్థాల్లో కలుస్తాయని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ పరిశోదనలో తేలింది. ఒక్క గీత నుంచి 9,100 మైక్రోప్లాస్టిక్ రేణువులు రిలీజ్ అవుతాయని ఐసీఎంఆర్ పేర్కొంది.ప్రమాదాన్ని తగ్గించాడనికి జాగ్రత్తలు:- ఖాళీ ప్యాన్ ను ఎక్కువ సేపు వేడి చేయొద్దు. ఇలా చేస్తే టెఫ్లాన్ పూత త్వరగా కరిగిపోతుంది.- వీలైనంత తక్కువ మంటపై వంటచేసుకోవాలి. 170 డిగ్రీస్ సెల్సియస్ కంటే ఎక్కవ టెంపరేచర్ లో వేడి చేస్తే నాన్ స్టిక్ డేంజరెస్ వాయువులను విడుదల చేస్తుంది.- ఎటువంటి రసాయన పూతలు లేని గ్రానైట్ పాత్రలు, మట్టిపాత్రలు, ఫుడ్ గ్రేడ్ స్టెయిన్‌లెస్ స్టీల్, లేని సిరామిక్ పాత్రలు వంట చేసుకోవడానికి బెస్ట్ అని ఐసీఎంఆర్ చెప్తోంది.- నాన్ స్టిక్ కోటింగ్ ను డ్యామేజ్ ( గీతలు) అయ్యేందుకు కారణమైయ్యే మెటల్ స్పూన్స్, స్టీల్ గంటెలు వాడకుండా సిలికాన్, చెక్క గరిటెలను ఉపయోగించండి.- నాన్ స్టిక్ కోటింగ్ అరిగిపోయిన ప్యాన్స్, బౌల్స్ కు బదులు కొత్త పాత్రలు వాడాలి.

# 6 నెలల్లోపే జీవిత కాల గరిష్టానికి బీఎస్ఈ.. 5 లక్షల కోట్ల డాలర్లకు ఎం-క్యాప్



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం సరికొత్త రికార్డు నమోదు చేశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 5 లక్షల కోట్ల డాలర్ల (రూ.414.75 లక్షల కోట్లు) మైలురాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి. జూన్ నాలుగో తేదీన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు లాభాల్లో సాగుతున్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు స్టాక్స్ విక్రయిస్తున్నా దేశీయ ఇన్వెస్టర్ల నుంచి స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది.2023 నవంబర్ 29 నాటికి బీఎస్ఈ లిస్టె కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 4 లక్షల కోట్ల డాలర్ల మార్కును దాటింది. కేవలం ఆరు నెలల్లోపే బీఎస్ఈ ఎం-క్యాప్ లక్ష కోట్ల డాలర్లు పుంజుకోవడం గమనార్హం. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ ఆల్ టైం గరిష్టానికి 250 పాయింట్ల దూరంలో నిలిచింది. స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ ఇండెక్సులు కొత్త గరిష్టాలకు దూసుకెళ్లాయి.దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు, రిటైల్ ఇన్వెస్టర్లు, అత్యంత సంపన్నుల (హెచ్ఎన్ఐఎస్) మద్దతుతో స్టాక్ మార్కెట్లలో బుల్ పరుగులు తీసింది. ఈ నెలలో దలాల్ స్ట్రీట్ నుంచి రూ.28 వేల కోట్ల లోపు విలువైన స్టాక్స్‌ను విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయించారుమెటల్, పవర్, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఇన్వెస్టర్ల నుంచి కొనుగోలు మద్దతు లభించింది. ఎనిమిది సెషన్లలో బీఎస్ఈలో ర్యాలీ కొనసాగింది. ఫలితంగా ఇన్వెస్టర్ల సంపద రూ.21.27 లక్షల కోట్లు పెరిగింది. గత మార్చి 13 నుంచి బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.372.17 లక్షల కోట్ల నుంచి రూ.42.46 లక్షల కోట్లు పెరిగింది.మంగళవారం ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ 73,842.96 పాయింట్ల వద్ద నష్టాలతో మొదలైంది. అంతర్గత ట్రేడింగ్‌లో 74,189.19 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి 73,762.37 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 52.63 పాయింట్లు కోల్పోయి 73,953.31 పాయింట్ల వద్ద నిలిచింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.05 పాయింట్ల లబ్ధితో 22,529.05 పాయింట్ల వద్ద ముగిసింది. అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ 83.31 వద్ద ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఎన్టీపీసీ లబ్ధి పొందగా, నెస్లే ఇండియా, మారుతి సుజుకి, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) స్టాక్స్ నష్టాలతో ముగిశాయి.

# ఒకవైపు అమ్మకాలు మరోవైపు లాభాలు..

పది రోజుల్లో 7 లక్షల కోట్లు పెరిగిన పీఎస్‌యూ సూచీలు

న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగా వదిలించుకోవడమే ధ్యేయంగా పనిచేస్తున్న కేంద్ర సర్కార్‌కు ఆయా సంస్థల షేర్లు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటంతో మింగుడుపడటం లేదు. నరేంద్ర మోదీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ సంస్థను వదలడం లేదు. ఏకంగా రికార్డు స్థాయి లాభాలను ఆర్జించిన సంస్థలను సైతం అమ్మకానికి పెట్టారు. ఎల్ఐసీతోపాటు ఏ సంస్థలో వాటాను బహిరంగ మార్కెట్లో అమ్మేశారు. మరోవైపు, ఈ సంస్థల షేర్లు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. నరేంద్ర మోదీ సర్కార్ మూడోసారి అధికారం చేపట్టిననాటి నుంచి ఆయా సంస్థల షేర్లు భారీగా లాభపడ్డాయి. ముఖ్యంగా గత 10 రోజుల్లో పీఎస్‌యూల షేర్లు రూ.7 లక్షల కోట్ల మేర పెరగడం విశేషం. పీఎస్‌యూలను తెగనమ్మేస్తామని ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టంచేసినప్పటికీ ఆయా షేర్లు మాత్రం మదుపరులు ఎగబడి కొనుగోలు చేస్తున్నారు. ఆయా సంస్థల్లో పెట్టుబడులు పెడితే భవిష్యత్తులో అధిక రాబడి వచ్చే అవకాశం ఉంటుందన్న అంచనాతో దేశీయ, విదేశీ మదుపరులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని మార్కెట్ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. వీటికితోడు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పీఎస్‌యూలు అంచనాలకుమించి రాణించడం కూడా మదుపరుల్లో ఉత్సాహన్ని నింపింది. ముఖ్యంగా దేశీయ బ్యాంకింగ్ దిగ్గజమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) రికార్డు స్థాయి లాభాలను ఆర్జించడంతోపాటు భారత్ పెట్రోలియం కార్పొరేషన్, కోల్ ఇండియాలు కూడా లాభాలు అత్యధికంగా నమోదయ్యాయి. ఆయా సంస్థల షేర్లు రాణించడంతో సంస్థల మార్కెట్ విలువ రెట్టింపుస్థాయిలో పెరిగింది. సంస్కరణలు కొనసాగుతుండటం, వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణలో భాగంగా ఈ సూచీలు రాణిస్తున్నాయి. అలాగే అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు కూడా ఆశావాదంగా కదులుతుండటం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు అధికంగా నిధులు కుమ్మరించడం కూడా కలిసొస్తున్నది. కానీ, పలువురు మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం దూసుకుపోతున్న పీఎస్‌యూల స్టాక్‌లు ఎప్పుడైనా పేలే అవకాశాలున్నాయని అంటున్నారు. మార్కెట్లు తీవ్ర హెచ్చుతగ్గుదలకు లోనుకావచ్చని, అప్పుడూ ఆయా సూచీలు కుప్పకూలే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు.



పదేండ్లలో 4 లక్షల కోట్లు

గడిచిన పదేండ్లలో ప్రభుత్వరంగ సంస్థ ల్లో వాటాల విక్రయం ద్వారా మోదీ సర్కార్ సేకరించింది అక్షరాల రూ.4.20 లక్షల కోట్లు. వీటిలో రూ.3.15 లక్షల కోట్లు మైనార్టీ వాటాను విక్రయించడంతో సమకూరగా, మరో రూ.69,412 కోట్లు మాత్రం పది ప్రభుత్వరంగ సంస్థల్లో వ్యూహాత్మక వాటాను విక్రయించడంతో లభించాయి. వీటిలో హెచ్‌పీసీఎల్, ఆర్ఈసీ, డీసీఐఎల్, హెచ్ఎస్‌సీసీ, ఎన్‌పీసీసీ, నెప్కో, టీహెచ్‌డీసీ, కామరాజర్ పోర్ట్, ఎయిర్ ఇండియా, ఎన్ఐఎన్ఎల్‌లు ఉన్నాయి.

పది రోజుల్లో 24 వేల కోట్లు

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చిన మొదట్లో వేలాది కోట్ల రూపాయల పెట్టుబడులను తరలించుకుపోయిన ఎఫ్‌పీఐ.. స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటుకావడంతో మళ్లీ పెట్టుబడుల వైపు మళ్లారు. ఈ నెల 10 నుంచి ఇప్పటి వరకు జరిగిన పది ఈక్విటీ ట్రేడింగ్ సెషన్లలో ఎఫ్‌పీఐలు ఏకంగా రూ.23,786 కోట్ల నిధులు కుమ్మరించారు. ఎఫ్‌పీఐలు పెట్టుబడులు పెట్టడానికి ప్రధానంగా మూడు కారణాలని, స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటుకావడంతో సంస్కరణలు కొనసాగే అవకాశం ఉండటం, చైనా ఆర్థిక వ్యవస్థ పరుగు నెమ్మదించడం, ముఖ్యంగా గడిచిన నెలరోజుల్లోనే రాగి ధరలు 12 శాతం తగ్గడం కూడా ఇందుకు కారణమని మోజోపీఎంఎస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అధికారి సునీల్ దమానియా తెలిపారు. అలాగే ఈక్విటీ మార్కెట్లో బ్లాక్ ఒప్పందాలు అధికంగా ఉండటం కూడా ఎఫ్‌పీఐల్లో జోష్ పెంచింది. జూన్ నెల వరకు ఎఫ్‌పీఐలు రూ.11,193 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.



# వైట్ లో అందాల పాలరాతి

మెగా హీరో వరుణ్ తేజ్ తో కలిసి లోఫర్ సినిమాతో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ దిశా పటానీ. ఈ అమ్మడు తెలుగు లో మొదటి సినిమాతో నిరాశ పరచడంతో ఆ తర్వాత ఆఫర్లు దక్కలేదు. ఆ సమయంలో బాలీవుడ్ లో ఈ అమ్మడు ప్రయత్నాలు చేసి సక్సెస్ అయ్యింది. బాలీవుడ్ లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా వరుస సినిమాల్లో నటిస్తోంది. అంతే కాకుండా తెలుగు లో కూడా ఈ అమ్మడు ప్రభాస్ కి జోడీగా కల్కి సినిమాలో నటించింది. సౌత్ లో చాలా కాలం తర్వాత నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సౌత్ సినిమాల్లో నటించేందుకు ఓకే చెప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా ఈ అమ్మడు సోషల్ మీడియాలో మాత్రం అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా మరోసారి తెల్లటి డ్రెస్ లో అందాల పాల రాతి శిల్పం మాదిరిగా ఈ అమ్మడు కెమెరా కు ఫోజ్ ఇచ్చి చూపు తిప్పుకోనివ్వడం లేదు. అందాల ముద్దుగుమ్మ దిశా పటానీ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇంతటి అందం ను తెలుగు లో వరుస సినిమాల్లో ఎప్పుడు చూస్తామా అంటూ తెలుగు ప్రేక్షకులు మాట్లాడుకుంటూ ఉన్నారు. బాలీవుడ్ లో ఈ అమ్మడు ఇంతటి అందంతో మరింత బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## అనసూయ గ్లామర్ మ్యాజిక్..

# ఈ లుక్ వేరే లెవల్



జబర్దస్త్ కామెడీ షోతో సూపర్ పాపులారిటీ దక్కించుకుంది యాంకర్ అనసూయ. తన అందం, అభినయంతో తనదైన గుర్తింపు సంపాదించుకుంది. తెలుగు ప్రేక్షకుల మనుసుల్లో చెరగని ముద్ర వేసుకుంది. బుల్లితెర యాంకర్ గా కెరీర్ పీక్స్ లో ఉన్న సమయంలో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు వరుస చిత్రాలు చేస్తూ ఆడియన్స్ ను అలరిస్తోంది. అయితే అనసూయ ఏం చేసినా స్పెషల్ గానే ఉంటుంది. సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటోంది అనసూయ. ఎప్పటికప్పుడు పలు విషయాల్లో ట్రెండ్ అవుతూనే ఉంటోంది. తనపై కామెంట్స్ చేసిన వారికి, ట్రోల్స్ చేసిన వారికి గట్టిగా కౌంటర్ ఇస్తుంటుంది. అసభ్యకరంగా మాట్లాడితే ఘాటుగా రియాక్ట్ అవుతుంటోంది. ఎవరు ఎలా ఉన్నా, తాను మాత్రం తగ్గేదేలే అంటూ ఒకానొక సందర్భంలో ఫైర్ అయింది. అలా తరచూ వార్తల్లో నిలుస్తూనే ఉంటోంది. సినిమాలతో సందడి చేస్తూనే సోషల్ మీడియాలో కూడా ఓ రేంజ్ లో అలరిస్తోంది అనసూయ. మోడ్రన్ అండ్ శారీ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. కుర్రకారును మైకం తెప్పిస్తోంది. పొట్టి డ్రెస్సులతో పాటు మోడ్రన్ ఔట్ ఫిట్స్ లో గ్లామర్ షో చేస్తుంటోంది. తాజాగా ఆరెంజ్ కలర్ చీరకట్టులో పద్ధతిగా కనిపిస్తూనే నెట్టింట సెగలు పుట్టిస్తోంది అనసూయ. తన చురకత్తి లాంటి చూపులతో నెటిజన్లను తెగ ఎట్రాక్ట్ చేస్తోంది. బ్లూ కలర్ గ్లాసెస్ తో కవ్విస్తున్న అనసూయ లుక్స్ వేరే లెవల్ అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. క్యాప్షన్ అదిరిపోయిందని చెబుతున్నారు. లాస్ట్ పిక్ లో టేబుల్ పై కూర్చున్న అనసూయను లేడీ బాస్ తో పోల్చుతున్నారు. రౌడీ బేబీలా ఉన్నారంటూ పొగిడేస్తున్నారు. తమ కామెంట్లతో బ్యూటీని ఇంకాస్త ఎంకరేజ్ చేస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా అనసూయ కొత్త పిక్సే కనిపిస్తున్నాయి. ప్రస్తుతం అనసూయ చేతి నిండా సినిమాలతో బిజీ బిజీగా గడుపుతోంది. అల్లు అర్జున్ పుష్ప-2లో లీడ్ రోల్ పోషిస్తోంది. దీంతో పాటు పలు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో కూడా యాక్ట్ చేస్తోంది. అనసూయ కాల్ షీట్స్ కోసం దర్శక నిర్మాతలు క్యూ కడుతున్నారట. ఇటీవల రిలీజైన రజాకార్ సినిమాలో కూడా కనిపించింది అనసూయ. మరి వరుస చిత్రాలతో ఈ బ్యూటీ ఎలాంటి హిట్లు కొడుతుందో వేచి చూడాలి

# 52 లో ప్రపోజల్స్ ఆ హాట్ బ్యూటీకి సొంతం!

బాలీవుడ్ లో ఎంతో మంది అందగత్తెలున్నారు. యువ నాయికల నుంచి సీనియర్ నాయికల వరకూ బ్యూటీ విషయంలో ఒకరికొకరు పోటీ పడుతుంటారు. కరీనా కపూర్.. రాణీ ముఖర్జీ..శ్రద్ధా కపూర్..కత్రినా కైఫ్.. జాన్వీ కపూర్..అలియాభట్ ఇలా ఎంతో మంది క్రేజీ భామలున్నారు. బ్యూటీ విషయంలో భామా మణులెవ్వరు తగ్గరు. అందమే అసూయపడేంత బ్యూటీ వీళ్ల సొతం. కానీ ఇలాంటి క్రేజీ భామల్నే హాట్ అప్పిరియన్స్ తో పక్కకు నెట్టేసింది 52 ఏళ్ల టబు. కొంత కాలంగా టబు ఏ రేంజ్ లో చెలరేగుతుందో తెలిసిందే.ఆన్ ది స్ర్కీన్ అయినా..ఆఫ్ ది స్ర్కీన్ అయినా టబు అందాల దాటి ఒకేలా ఉంటుంది ఇప్పటికే ప్రూవ్ అయింది. %--%ది క్రూ%--% చిత్రం రిలీజ్ సమయం దగ్గరపడుతోన్న కొద్ది టబు అంతకంతకు నెట్టింట చెలరేగుతుంది. సినిమా స్టిల్స్ కి ధీటుగా ప్రయివేటు ఫోటోల్ని నెట్టింట వదులుతుంది. తాజాగా అమ్మడు మరో ఇంట్రెస్టింగ్ పిక్ తో నెటింట్లోకి వచ్చేసింది. ఎరుపు వర్ణం ఔట్ ఫిట్ లో టబు నవ నాయికల్నే తలపిస్తుంది. అమ్మడి బ్యూటీకి కుర్రాళ్లందరికి మతి పోతుంది. వీల్ పై అమ్మడి హాట్ భంగిమకి ఫిదా అవుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రపోజల్స్ ఒక్కొక్కరుగా వదులుతున్నారు. విల్ యూ మ్యారీ మీ అంటూ కుర్రాళ్లంతా ఎగబడుతున్నారు. ఐలవ్ యూ చెబుతూ నీ ప్రేమకై సదా బానిసనంటూ తమదైన శైలిలో ప్రపోజ్ చేస్తున్నారు. లవ్ సింబల్స్..మండుతోన్న ఎమోజీలను పోస్ట్ చేసి తమ మనసులో భావాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. 52 ఏళ్ల వయసులో ఇలా ప్రపోజల్స్ రావడం అంటే చిన్న విషయం కాదు. ఎంతో క్రేజ్ ఉంటే తప్ప సాధ్యం కానిది. అందులో నేను ముందున్నానంటూ టబు ఇలా మురిపిస్తుంది. మరో రెండు రోజుల్లో ది క్రూ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎగిరే విమానంలో అమ్మడు చిలిపి దొంగతనాలు ఎలా చేస్తుందని? అంతా ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.





# వధువు తమన్నా సుగుణసుందరి అవతారం



అవును.. ఇది సడెన్ ట్విస్ట్.. ఊహించని ట్విస్ట్.. వరుసగా కథానాయికలు వధువులుగా మారుతున్నారు. నచ్చినవాడిని పెళ్లాడేస్తున్నారు. కానీ చాలా కాలంగా తమన్నా పెళ్లి గురించి అడిగితే దాటవేస్తోంది. ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు. తన ప్రియుడు విజయ్ వర్మతో డేట్ గురించి మాత్రమే మాట్లాడుతోంది కానీ, పెళ్లి గురించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. చూస్తుంటే ఇక తమన్నాకు కూడా లగ్గం పెట్టే సమయం ఆసన్నమైందని నెటిజనుల్లో గుసగుస ఆగడం లేదు. అయితే ఇంతలోనే ఒక సడెన్ ట్విస్ట్. తమన్నా వధువుగా మారింది. బ్రైడల్ దుస్తుల్లో ఫోటోషూట్ లో పాల్గొంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో దుమారం రేపుతున్నాయి. అయితే తమన్నా నిజంగానే పెళ్లికూతురు అవుతోందా? అంటూ అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తమన్నా పెళ్లికూతురు అయిన మాట నిజమే కానీ, ఇది కేవలం డిజైనర్ షో కోసం మాత్రమే. ఇది కేవలం ఒక అందమైన డిజైనర్ ఫోటోషూట్. ప్రఖ్యాత డిజైనర్ రాహుల్ మిశ్రా రూపొందించిన బ్రైడల్ డిజైనర్ దుస్తుల్లో తమన్నా ముగ్ధ మనోహర రూపం కట్టి పడేస్తోంది. రకరకాల డిజైనర్ దుస్తుల్లో తమన్నా వధువు అవతార్ మతులు చెడగొడుతోంది. ఇందులో ఒక ఫోటోగ్రాఫ్ లో తమన్నా మత్స్యకన్య అవతారంలోను కనిపించింది. ఈ లుక్ నిజంగా స్టన్నింగ్. నేలమీదికి జాలువారుతూ పొడవాటి డిజైనర్ లెహంగాలో తమన్నా విరహాన్ని ప్రదర్శిస్తున్న మరో ఫోటోగ్రాఫ్ కూడా వేడి పెంచుతోంది. వీటికి భిన్నంగా బుట్ట బొమ్మ అవతారంలో భారీతనం నిండిన డిజైనర్ ఫ్లోరల్ టాప్ లోను తమన్నా ఎంతో అందంగా కనిపించింది. ఈ ఫోటోషూట్ లో తమన్నా బెస్ట్ గెటప్స్ యూత్ ని ఆకర్షిస్తున్నాయి. మరోవైపు తమన్నా కెరీర్ పరంగా సెలక్టివ్ గా ముందుకు సాగుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే తమన్నా ఓదెలా 2లో నటిస్తోంది. ఇటీవల మహా శివరాత్రి 2024 నాడు తమన్నా నటిస్తున్న చిత్రం %--%ఓదెలా 2%--% ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. హర్ హర్ మహాదేవ్! హ్యాపీ మహా శివరాత్రి అంటూ పోస్టర్ కి క్యాప్షన్ ని కూడా ఇచ్చింది తమన్నా. పోస్టర్‌లో తమన్నా సాధువు అవతారంలో కనిపించి ఆశ్చర్యపరిచింది. ఒక చేతిలో పవిత్రమైన శంఖం .. మరో చేతిలో డ్రమ్‌ని పట్టుకుని వింతగా కనిపించింది.



